




# ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక

సంపుటి: 4 సంచిక: 307, పేజీలు - 08

బుధవారం, మార్చి 26, 2025 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati







## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు

**- ప్రకటించిన నిర్మలా సీతారామన్**



2లో..

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

2లో..



## వైఎస్ అవినాష్ రెడ్డికి బిగ్ షాక్

**- సుప్రీంలో ఏపీ సర్కార్ అఫిడవిట్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీలో కడప వైసీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. గతంలో

2లో..

# ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణం

**- రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ పచ్చజెండా**

**- ప్రస్తుత విస్తరణలో నలుగురి అవకాశం? - వీటితో పాటు డిప్యూటీ స్పీకర్, చీఫ్ విప్ పదవులు భర్తీ?**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** త్వరలోనే రాష్ట్రంలో మంత్రివర్గం విస్తరణ జరగనుంది. సోమవారం సాయంత్రం ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌లతో సమావేశమయ్యారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ సైతం ఈ భేటీలో పాల్గొన్నారు. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులు, మంత్రివర్గ విస్తరణలో ఎవరెవరికి అవకాశం కల్పించాలన్న విషయాలతోపాటు ఏప్రిల్ 24 నుంచి 26 వరకు హైదరాబాద్‌లో నిర్వహించనున్న 'భారత్ సంవిధాన్' అంతర్జాతీయ సదస్సు పైనా సుదీర్ఘంగా చర్చించినట్లు తెలిసింది. భారత సంవిధాన్ సమావేశాలకు సుమారు 80 దేశాల నుంచి ప్రతినిధులు హాజరవుతారని భావిస్తున్నారు. అయితే, ప్రస్తుత భేటీలో రాష్ట్ర మంత్రివర్గ విస్తరణపైనే ఎక్కువగా చర్చించినట్లు సమాచారం. ఆరుగురికి చోటు కల్పించడానికి అవకాశం ఉండగా, ప్రస్తుతం నాలుగు స్థానాలను భర్తీ చేసి, రెండు ఖాళీలను మరోసారి భర్తీ చేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయవర్గాల ద్వారా తెలిసింది. గతంలో కోర్ కమిటీతో జరిగిన చర్చల్లోనే నాయకులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేసినందున, ప్రస్తుత సమావేశంలో ఆయా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకొన్నట్లు తెలిసింది.

**- ఈ ఎమ్మెల్యేలకు ఛాన్స్ దక్కే అవకాశం**



- మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి ముదిరాజ్కు మంత్రివర్గంలో స్థానం కల్పిస్తామని లోక్సభ ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. దీంతో ఆయనకు తాజా విస్తరణలో అవకాశం కల్పించాలనే విషయమై చర్చ జరిగినట్లు సమాచారం.
- చెన్నూరు ఎమ్మెల్యే జి.వివేక్ పేరును సైతం పరిగణనలోకి తీసుకొన్నట్లు సమాచారం. ఈయనకు కూడా ఎన్నికల సమయంలో హామీ ఇచ్చారు.
- నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీ మంత్రి, బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి పేరును కూడా చర్చించినట్లు సమాచారం. ఎందుకంటే ప్రస్తుతం నిజామాబాద్ జిల్లా నుంచి మంత్రివర్గంలో

2లో..

## ట్రంప్ సుంకాల దెబ్బ

**- టారిఫ్‌లు తగ్గించేందుకు మోదీ సర్కార్ చర్యలు**




**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** భారత్-అమెరికా మధ్య ప్రస్తుతం వాణిజ్య ఒప్పందం కోసం చర్చలు జరుగుతున్నాయి. అయితే అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై విధించే సుంకాలు తగ్గించాలని ఆ దేశ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రపంచ దేశాలకు సూచిస్తున్నారు. లేకపోతే ఆయా దేశాలపై ప్రతీకార సుంకాలు తప్పవని తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అమెరికా నుంచి దిగుమతి చేసుకునే వస్తువులపై పన్నులు తగ్గించాలని భారత ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం 55 శాతం ఉన్న సుంకాలను 30 శాతానికి తగ్గించాలని మోదీ సర్కార్ భావిస్తోంది. ఈ సుంకాల తగ్గింపు ఏకంగా 23 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో దాదాపు రూ.2 లక్షల కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు. అయితే ఈ నిర్ణయం ఇంకా పరిశీలన దశలోనే ఉన్నట్లు తెలుస్తోంది. భారత్, అమెరికా వాణిజ్య ఒప్పంద

2లో..

## విడదల రజినీకి బిగుస్తున్న ఉచ్చు

**- వెలుగులోకి సంచలన విషయాలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్ యజమాని నుండి అక్రమ వసూళ్ళకు పాల్పడినట్టు ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ మంత్రి వైసిపి నాయకురాలు విడదల రజనీపై సిఐడి కేసు నమోదైన విషయం తెలిసిందే. ఇక ఈ కేసులో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలు విడదల రజినీ మెడకు ఉచ్చు బిగుస్తుంది అన్న సంకేతాలను ఇస్తోంది. ఈ కేసులో ఐపీఎస్ అధికారి పల్లె జాషువాను నిందితుడిగా చేర్చడంతో తాజాగా ఆయన ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం కీలకంగా మారింది. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కి జాషువా ఇచ్చిన లిఖితపూర్వక సమాధానం తాజాగా వెలుగులోకి వచ్చింది. ఇక అందులో ఆయన విడదల రజిని గురించి అనేక కీలక విషయాలను వెల్లడించారు. 2019 జూన్ 24వ తేదీ నుండి 2021 ఆగస్టు 24వ తేదీ వరకు తాను రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారిగా గుంటూరుకు పని చేశానని జాషువా పేర్కొన్నారు. అప్పుడు చిలకలూరిపేట ఎమ్మెల్యే విడదల రజిని తమ కార్యాలయానికి వచ్చి

3లో..

## ఎమ్మెల్యేల ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా.?

**- సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ/ హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణలో భాగంగా ప్రతివాదులపై సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కౌంటర్ దాఖలు చేయడానికి ఇంకా ఎంత టైం ఇవ్వాలి, ఇంకా ఎన్ని రోజులు గడువు ఇవ్వాలంటూ ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా అని జడ్జి జస్టిస్ గవాయి చురకలు అంటించారు. ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసు పిటిషన్ తదుపరి విచారణను సుప్రీం ధర్మాసనం ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఆ విచారణలో ప్రతివాదుల వాదనలు వినే అవకాశం ఉంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి తరఫున లాయర్ సుందరం వాదనలు వినిపించారు. బీఆర్ఎస్ నుంచి గెలిచి అధికారం ఉందని కాంగ్రెస్ పార్టీలో చేరారని స్పీకర్‌కు ఫిర్యాదు



చేసిన పట్టించుకోలేదన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు కనీసం నోటీసులు కూడా ఇవ్వలేదని ఒక ఎమ్మెల్యే అయితే కాంగ్రెస్ టికెట్ మీద లోకసభ

2లో..

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

**- మాట ఇచ్చినట్టుగానే మంచి పాలన అందిస్తున్నాం**

**- 15శాతం వృద్ధితోనే స్వర్ణాంధ్ర-2047 సాధ్యం**

**- ప్రతీ అధికారి ప్రజల పట్ల బాధ్యతగా వ్యవహరించాలి**

**- గౌరవభావంతో సంక్షేమ పథకాలు అందించండి**

**- ఏప్రిల్ మొదటివారంలో మెగా డీఎస్సీ నోటిఫికేషన్**

**- జిల్లాల కలెక్టర్ల తొలిరోజు సమావేశంలో ముఖ్యమంత్రి చంద్రబాబు**





**అమరావతి( ప్రశ్న న్యూస్)** విధ్వంసమైన రాష్ట్రాన్ని గాడిన పెట్టి, పునర్నిర్మిస్తామని ఎన్నికల ముందు ప్రజలకు హామీ ఇచ్చినట్టుగానే దానిని నిలబెట్టుకునేందుకు ఈ 9 నెలల పాలనలో కృషి చేశామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. గత ప్రభుత్వం ఐదేళ్లు తమ విధ్వంస పాలనతో రాష్ట్రాన్ని వెనక్కి తీసుకెళ్లిందని, జరిగిన నష్టాన్ని రాష్ట్రం అధిగమించి అభివృద్ధి చెందేలా, ప్రజలకు సంక్షేమం అందించేలా చిత్తశుద్ధితో పనిచేయాలని ముఖ్యమంత్రి జిల్లాల కలెక్టర్లకు సూచించారు. సచివాలయంలో మంగళవారం జరిగిన కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రజల కోసం, జిల్లా కోసం ఏం చేయాలనే దానిపై యాక్షన్ ప్లాన్ తయారుచేసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.

2లో..

## ఎంఎంటీఎస్ అత్యాచార ఘటన కేసులో పురోగతి

**- పోలీసుల అదుపులో అనుమానితుడు**

**- మేడ్చల్ జిల్లాకు చెందిన జంగం మహేష్‌గా గుర్తింపు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ ఎంఎంటీఎస్ అత్యాచారయత్నం ఘటన తెలుగు రాష్ట్రాల్లో సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. అనంతపురం జిల్లాకు చెందిన ఓ యువతి ఈనెల 23న సికింద్రాబాద్ నుంచి మేడ్చల్‌కు వెళ్లేందుకు ఎంఎంటీఎస్ ట్రైన్‌లోకి ఎక్కగా ఒంటరిగా ఉన్న ఆమెపై ఓ దుండగులు అత్యాచారయత్నానికి పాల్పడ్డాడు. దీంతో కదులుతున్న ట్రైన్ నుంచి ఆమె కిందకు దూకగా తీవ్ర గాయాలతో గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ ఘటనపై ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు లేవని ఆడపిల్లలకు రక్షణ

2లో..

## డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది

**- లోక్ సభలో వెల్లడించిన కేంద్ర సహాయమంత్రి బండి సంజయ్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** డిజిటల్ అరెస్టుల పేరుతో సైబర్ నేరాలకు పాల్పడుతున్న వారి ఆట కట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం నడుం బిగించింది. ఈ మేరకు తీసుకున్న చర్యల్లో భాగంగా ఫిబ్రవరి 7.81 లక్షల సిమ్ కార్డులను, 83 వేల

2లో..

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో మరో మృతదేహం వెలికితీత

**- నాగర్‌కర్నూల్ ఆస్పత్రికి తరలింపు**



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** శ్రీశైలం ఎడమ గట్టు కాలువ సొరంగం నుంచి మరో మృతదేహాన్ని వెలికితీశారు. సహాయక చర్యల్లో భాగంగా మంగళవారం ఉదయం మృతదేహం ఆనవాళ్లను రెస్క్యూ టీమ్ గుర్తించింది. మధ్యాహ్నానికి మట్టిని తొలగించి మృతదేహాన్ని టన్నెల్ నుంచి బయటకు తీసుకొచ్చారు. అనంతరం అధికారుల అనుమతితో నాగర్ కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని అంబులెన్సులో తరలించారు. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ లో మొత్తం 8 మంది చిక్కుకోగా, మూడు వారాల

2లో..

## హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ లు

**- సంయుక్తంగా రెండు కమిటీలు వేయాలని హైడ్రా, జీహెచ్ఎంసీ నిర్ణయం**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరంలో వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలు, వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యల పరిష్కారంపై జీహెచ్ఎంసీ, హైడ్రా ప్రత్యేకంగా దృష్టి సారించాయి. వరద ముప్పుతో పాటు అగ్ని ప్రమాదాలకు ఆస్కారం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో అధికారులు, సిబ్బందితో సమావేశమైన హైడ్రా కమిషనర్ రంగనాథ్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తి వర్షాకాలంలో తీసుకోవాల్సిన చర్యలు, అగ్నిప్రమాదాల నివారణపై సమీక్షించారు.

**- అవగాహన కల్పించాలి**

అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ డిపార్టుమెంట్‌తో పాటు హైడ్రా, జీహెచ్ఎంసీ విభాగాలతో కలిసి ఒక కమిటీని ఏర్పాటు చేయాలని,

3లో..



## ఓఆర్ఆర్‌పై తొలిసారి డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్

**- హైదరాబాద్ ఔటర్ రింగు రోడ్డుపై మరో ఇంటర్ ఛేంజ్**

**- తొలిసారిగా డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్ - బుద్వేల్ సమీపంలో ఏర్పాటు**

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. దేశంలోని టాప్ 5 నగరాల్లో ఒకటిగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో నగర ప్రజలకు మౌళిక వసతుల కల్పనపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టింది. నగరంలో కొత్తగా ఫ్లైఓవర్లు, అండర్ పాసులు, కొత్త రహదారుల నిర్మాణం, విస్తరణ వంటి పనులు ఇప్పటికే పూర్తి చేసింది. మరికొన్ని ఫ్లైఓవర్లు, అండర్‌పాసులు, రోడ్లు నిర్మాణ దశలో ఉన్నాయి. ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలు నగరం నుంచి ఈజీగా రాకపోకలు సాగించేలా సికింద్రాబాద్ నుంచి శామీర్‌పేట వరకు డబుల్ డెక్కర్ కారిడార్లు కూడా ప్రతిపాదించారు. తాజాగా హైదరాబాద్ నగరానికి మణిహారమైన ఔటర్ రింగురోడ్డుపై తొలిసారిగా డబుల్ డెక్కర్



ఇంటర్‌చేంజ్ అందుబాటులోకి రానుంది. రెండేసీ ఎంట్రీ, ఎగ్జిట్ మార్గాలతో రెండు లేన్లతో ప్రాజెక్టును నిర్మించనున్నారు. బుద్వేల్ వద్ద హెచ్ఎండీఏ లేఅవుట్ నుంచి

2లో..

## ప్రసాదంపై జీఎస్టీ మినహాయింపు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జీఎస్టీ నుండి ఆలయ ప్రసాదాలను మినహాయిస్తున్నట్లు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల సందర్భంగా లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై జరిగిన చర్చలో ఆమె ఈ ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు కీలక విషయాలను వెల్లడించారు. దేవాలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలపై జీఎస్టీ వర్తించదని ఆమె స్పష్టం చేశారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితులలో నెలకొన్న అనిశ్చితిని తొలగించే క్రమంలో ఆన్‌లైన్ ప్రకటనలపై విధిస్తున్న ఈక్వలైజేషన్ లెవీ/డిజిటల్ పన్నును రద్దు చేయనున్నట్లు ఆర్థిక మంత్రి తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇది కూడా ఒకటి.

## జమిలి ఎన్నికలపై ఏర్పాటైన జేపీసీ గడువు పొడిగింపు

న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జమిలి ఎన్నికల కోసం ఏర్పాటు చేసిన సంయుక్త పార్లమెంటరీ కమిటీ (జేపీసీ) కాలపరిమితిని పెంచేందుకు లోక్‌సభ అంగీకరించింది. జమిలి ఎన్నికల కోసం లోక్‌సభలో ప్రవేశపెట్టిన రాజ్యాంగ సవరణ బిల్లుపై అధ్యయనం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం జేపీసీని ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. తాజాగా, బీజేపీ ఎంపీ పీపీ చౌదరి ప్రతిపాదించిన గడువు పెంపు తీర్మానానికి సభ ఆమోదం తెలిపింది. రాబోయే వర్షాకాల సమావేశాల చివరి వారంలో తొలి రోజు వరకు గడువును పొడిగించింది. 39 మంది ఎంపీలతో ఏర్పాటు చేసిన జేపీసీ కమిటీ ఈ బిల్లును అధ్యయనం చేస్తోంది. ఇందులో లోక్‌సభ నుంచి 27, రాజ్యసభ నుంచి 12 మంది సభ్యులు ఉన్నారు. వాస్తవానికి ఈ కమిటీ కాలపరిమితి ఏప్రిల్ 4న ముగియనుంది. ఈ బిల్లుపై చేయాల్సిన పని ఇంకా మిగిలి ఉందని అధికార వర్గాలు వెల్లడించిన నేపథ్యంలో జేపీసీ గడువు పొడిగించే తీర్మానానికి లోక్ సభ ఈరోజు ఆమోదం తెలిపింది.

## వైఎస్ అవినాష్ రెడ్డికి బిగ్ షాక్

తన బాబాయ్ వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో సీబీఐ నిందితుడిగా చేర్చిన అవినాష్ రెడ్డి ప్రస్తుతం బెయిల్ పై ఉన్నారు. అయితే ఈ కేసులో ఆయన పాత్రను నిర్ధారించేలా ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో కీలక అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో సుప్రీంకోర్టు ఈ వ్యవహారంపై ఎలా స్పందిస్తుందన్నది ఉత్కంఠ రేపుతోంది. మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య తర్వాత సీబీఐ దర్యాప్తు మొదలుపెట్టింది. అయితే సీబీఐ ఈ కేసులో వివేకా పీఏ కృష్ణారెడ్డి పాత్రపై అనుమానాలు వ్యక్తం చేయగా ఆయన మాత్రం సీబీఐ ఎస్పీ రామ్ సింగ్, వివేకా కుమార్తె సునీతారెడ్డి, అల్లుడు నర్రెడ్డి రాజశేఖర్ రెడ్డిపై ఆరోపణలు చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీని ఆధారంగా గతంలో పులివెందుల పోలీసులు వీరిపై కేసు నమోదు చేశారు. తాజాగా దీనిపై మరోసారి విచారణ జరిపిన పోలీసలు కృష్ణారెడ్డి తప్పుడు ఫిర్యాదు చేసినట్లు తేల్చారు. అయితే వైఎస్ అవినాష్ రెడ్డి సూచనల మేరకే వివేకా పీఏ కృష్ణారెడ్డి ఇలా పోలీసులకు తప్పుడు ఫిర్యాదు చేసినట్లు పోలీసులు నిర్ధారణకు వచ్చారు. వివేకా కుమార్తె, అల్లుడిని ఈ హత్య కేసులో ఇరికించే లక్ష్యంతోనే వైఎస్ అవినాష్ రెడ్డి కృష్ణారెడ్డి సాయంతో ఈ ఫిర్యాదు చేయించి కేసు నమోదు చేయించారని పులివెందుల కోర్టుకు సమర్పించిన అఫిడవిట్ లో ప్రభుత్వం పేర్కొంది. ఇప్పుడు ఇదే విషయాన్ని పేర్కొంటూ సుప్రీంకోర్టులో అదనపు అఫిడవిట్ దాఖలు చేసింది. దీంతో ఈ మొత్తం వ్యవహారంలో వైఎస్ అవినాష్ రెడ్డికి ఉచ్చు బిగిస్తున్నట్లు తెలుస్తోంది.

## ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణం

ఎవరూ లేరు. ఈయనను మంత్రివర్గంలో తీసుకోవడానికి సీఎం రేవంత్ గట్టిగా కోరుకున్నట్లు తెలుస్తోంది.

- అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్లో చేరిన మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పిస్తామని హామీ ఇచ్చినట్లు ప్రచారంలో ఉంది. అయితే ఇప్పటికే ఆయన సోదరుడు వెంకట్రెడ్డి మంత్రివర్గంలో ఉన్నందున మళ్లీ రాజగోపాల్రెడ్డికి అవకాశం కల్పించడంపై గతంలో విస్తృతంగా చర్చ జరిగింది. అయినా ఎన్నికల ముందు మంత్రి పదవి ఇస్తామనే హామీ మేరకు ఇవ్వనున్నట్లు సమాచారం.

ఒకవేళ కేబినెట్లో ఆరు ఖాళీలను భర్తీ చేసే అవకాశం వస్తే ఎస్టీ, మైనార్టీవర్గాల నుంచి ఒక్కొక్కరికి అవకాశం కల్పించనున్నట్లు తెలిసింది. మల్రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్రెడ్డి, ఐలయ్య, ఆది శ్రీనివాస్, బాలూ నాయక్, మురళీ నాయక్, రాంచంద్రునాయక్ , ప్రేమ్సాగర్రావు తదితర పేర్లపైన కూడా చర్చ జరిగినట్లు తెలిసింది. ఉప సభాపతిగా లంబాడా వర్గానికి చెందిన ఎమ్మెల్యేకు అవకాశం కల్పించే అవకాశం ఉంది. చీఫ్ విప్ పదవికి ఆదిశ్రీనివాస్కు అవకాశం ఉన్నట్లు సమాచారం. మైనారిటీలకు అవకాశమిస్తే ఎమ్మెల్సీ అమీర్ అలీఖాన్‌కు చోటు దక్కే అవకాశం ఉంది. ఈ సమావేశంలో తీసుకొన్న నిర్ణయాలు అధికారికంగా వెల్లడి కాకపోయినా, ఏప్రిల్ 3న కొత్త మంత్రులతో ప్రమాణ స్వీకారం చేయించే అవకాశం ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

## ట్రంప్ సుంకాల దెబ్బ

చర్చల్లో భాగంగా దిగుమతులపై సుంకాలను తగ్గించడానికి కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉండగా దానికి ప్రతిఫలంగా భారత్ నుంచి ఎగుమతి అవుతున్న వస్తువులపై అమెరికా విధిస్తున్న పన్నుల నుంచి ఉపశమనం పొందాలని కోరుకుంటుంది. సుంకాలను 55 శాతం నుంచి 30 శాతం వరకు తగ్గించే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ చర్చలు త్వరలోనే ఫలితాలు ఇస్తాయని కేంద్ర ప్రభుత్వ వర్గాలు ఆశిస్తున్నాయి. ఇందులో భాగంగా అమెరికా నుంచి దిగుమతి చేసుకునే 50 శాతం కంటే ఎక్కువ వస్తువులపై సుంకాలను తగ్గించడానికి భారత్ సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. వీటి విలువ సుమారు 23 బిలియన్ డాలర్లు అంటే మన కరెన్సీలో దాదాపు రూ.2 లక్షల కోట్లు ఉంటుందని తెలుస్తోంది. అమెరికా దిగుమతులపై సుంకాలను తగ్గించేందుకు భారత్ సుముఖంగా ఉన్నప్పటికీ అందుకు ప్రతిగా పన్నుల నుంచి ఉపశమనం పొందాలని కోరుకుంటోంది. ఏప్రిల్ 2వ తేదీ నుంచి ప్రపంచవ్యాప్తంగా పరస్పర సుంకాలను విధిస్తారని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన నేపథ్యంలో ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆందోళనలు నెలకొంటున్నాయి. 55 శాతం అమెరికన్ వస్తువులపై ప్రస్తుతం 5 శాతం నుంచి 30 శాతం వరకు సుంకాలు విధిస్తున్న భారత్ వాటిని తగ్గించడానికి సిద్ధంగా ఉంది. సుంకాలను తగ్గించాలనే నిర్ణయాన్ని భారత్ తీసుకుంటే.. అది అమెరికా నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై గణనీయమైన ప్రభావం చూపనుంది. అదే సమయంలో భారత్ నుంచి ఎగుమతయ్యే వస్తువులపై అమెరికా విధించే సుంకాలను తగ్గించాలని కోరుకుంటోంది. ప్రపంచ వాణిజ్య సంస్థ డేటా ప్రకారం అమెరికా సగటు సుంకం 2.2 శాతం కాగా భారత్ విధించే సుంకం 12 శాతం. అమెరికాకు భారత్‌తో 45.6 బిలియన్ డాలర్ల వాణిజ్య లోటు ఉంది. భారత్ నుంచి అమెరికాకు ఎగుమతి అయ్యే వస్తువుల్లో ముత్యాలు, ఖనిజ ఇంధనాలు, యంత్రాలు, బాయిలర్లు, విద్యుత్ పరికరాలు ఉంటాయి. వీటిపై సుంకాలు పెరిగితే భారతీయ ఎగుమతులపై ప్రభావం పడనుంది. ఫార్మాస్యూటికల్, ఆటోమోటివ్ ఎగుమతులు కూడా పరస్పర సుంకల కారణంగా తీవ్ర అంతరాయాన్ని ఎదుర్కొనే అవకాశం ఉంది. అయితే మాంసం, మొక్కజొన్న, గోధుమలు, పాల ఉత్పత్తులపై ప్రస్తుతం ఉన్న 30 శాతం నుంచి 60 శాతం సుంకాలను తగ్గించడానికి భారత్ సిద్ధంగా లేదు. అయితే బాదం, పిస్తా, వోట్‌మీల్, క్వినోవాపై సుంకాలను తగ్గించే అవకాశాలు ఉన్నాయి. ఆటోమొబైల్ సుంకాలను దశలవారీగా తగ్గించాలని భారత్ కోరుకుంటోంది.

## ఓఆర్ఆర్పై తొలిసారి డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్

రాకపోకలు సాగించేందుకు ఔటర్ రింగు రోడ్డుకు లింకు కోసం ఈ డబుల్ డెక్కర్ ఇంటర్‌చేంజ్ నిర్మిస్తున్నారు. ప్రస్తుతం హైదరాబాద్ ఓఆర్ఆర్ పైకి ఎక్కడ పడితే అక్కడే వాహనాలు వచ్చే అవకాశం లేదు. కేవలం ఇంటర్ ఛేంజ్‌ల వద్ద మాత్రమే ఔటర్ రింగు రోడ్డు పైకి, కిందకు వెహికల్స్ రాకపోకలు సాగించే వీలు ఉంటుంది. ప్రస్తుతం 19 ప్రాంతాల్లోమే మాత్రమే ఇంటర్ ఛేంజ్‌లు ఉన్నాయి. ప్రస్తుతం హైదరాబాద్ శివారు ప్రాంతాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో పలు ప్రాంతాల్లో హెచ్ఎండీఏ కొత్తగా ఇంటర్‌ఛేంజ్‌లను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. బుద్వేల్‌లో 182 ఎకరాల్లో హెచ్ఎండీఏ లేఅవుట్ సిద్ధం చేయగా అక్కడ ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి మౌళిక వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తుంది లేఅవుట్ నుంచి నేరుగా అవుటర్ రింగ్ రోడ్డు పైకి చేరుకునేందుకు వీలుగా డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్‌ను నిర్మించ తలపెట్టారు. శంషాబాద్ వైపు ఎంట్రీ, ఎగ్జిట్‌తోపాటు పటాన్‌చెరు వైపు ఎంట్రీ, ఎగ్జిట్ ఏర్పాటు చేయనున్నారు. ఈ రెండు లేన్లు ఒకదానిపై ఒకటి ఏర్పాటు చేయనున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. అవుటర్‌పై ప్రస్తుతం ఎక్కడా కూడా ఫ్లైఓవర్ నిర్మాణాలు చేపట్టలేదు.ం

తొలిసారిగా బుద్వేల్ వద్ద డబుల్ డెక్కర్ ఇంటర్‌ఛేంజ్ మార్గాన్ని ఏర్పాటు చేస్తున్నారు. రానున్న ఏడాదిలోపు దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు హెచ్ఎండీఏ అధికారులు వెల్లడించారు. ఈ ఇంటర్ ఛేంజ్ అందుబాటులోకి వస్తే బుద్వేల్‌లో ప్లాట్లు కొన్నవారు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈజీగా ప్రయాణాలు సాగించొచ్చు.

# విధ్వంసం నుంచి వికాసం వైపు రాష్ట్రం

ప్రజలపై మీ ప్రభావం ఎక్కువగా ఉంటుందని, మీ పనితీరుతో వచ్చే ఫలితాలు వారిపై శాశ్వతంగా చూపిస్తాయని జిల్లా కలెక్టర్లను ఉద్దేశించి అన్నారు. 26 జిల్లాల కలెక్టర్ల పనితీరును నిరంతరం సమీక్షిస్తున్నామని చెప్పారు.

### - ప్రజా సంక్షేమం మీ బాధ్యత

సంక్షేమం ఫలాలు సక్రమంగా ప్రజలకు అందాలి అని తెలిపారు ప్రభుత్వం చేపట్టిన ప్రతి కార్యక్రమం చివరిస్థాయి వరకు చేరాలి. ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలను దానం చేసినట్లు కాకుండా గౌరవభావంతో ఇవ్వాలి అన్నారు. ప్రతి అధికారి బాధ్యతగా వ్యవహరించాలి. ప్రజలే ఫస్ట్ అనే విధానంతో ముందుకెళ్లాలి. మీరు చేసే ప్రతిపనిని మేము సమీక్షిస్తున్నాం. పౌరులకు అందించే 22 సేవల నుంచి అభిప్రాయాలు తీసుకుంటున్నాం. ఈ ప్రభుత్వం మా కోసమే పని చేస్తోందన్న నమ్మకం ప్రజల్లో కలిగించాలి అని తెలిపారు.

### - డీఎస్సీ మెగా నోటిఫికేషన్

ఏప్రిల్ మొదటి వారంలోనే డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తాం. పగడ్బంధీగా మెగా డీఎస్సీ నిర్వహించాలి. 16,347 టీచర్ పోస్టులు భర్తీ చేయాలనే దస్త్రంపైనే మొదటి సంతకం చేశాం. పాఠశాలలు ప్రారంభించే సమయానికి నియామకాలు పూర్తవ్వాలి. గతంలో రాష్ట్రంలో ఒకేసారి 1.5 లక్షల టీచర్ ఉద్యోగాలు ఇచ్చిన ఘనత టీడీపీ ప్రభుత్వానిది. 80 శాతం ఉపాధ్యాయులను మా హయాంలోనే నియమించాం అని అన్నాడు.

### - విజన్ మనకు ఒక డైరెక్షన్

స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ లో 10 సూత్రాలు పొందుపరిచాం. రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గం, మండలం, గ్రామ సచివాలయ పరిధి వరకూ ప్రణాళికలు ఉండాల్సిందే. జిల్లాలో విజన్ ఎక్జిక్యూటివ్ ఛైర్మన్‌గా కలెక్టర్ ఉంటారు అని తెలిపారు. నియోజవకర్గాలకు ఎమ్మెల్యే ఛైర్మన్‌గా ఉంటారు. రాష్ట్రంలో రూ.55 వేల కోట్ల విలువైన జాతీయ రహదారుల పనులు జరుగుతున్నాయి. రెండేళ్లలో ఈ ప్రాజెక్టులన్నీ పూర్తవ్వాలి. పర్యావరణ, ఇతర అనుమతులకు కలెక్టర్లు చొరవ తీసుకోవాలి అని అన్నారు.

### - పాలనకు ప్రజామోదం ఉండాలి

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలు అయింది. ఈ 9 నెలల్లో 3వ సారి కలెక్టర్లతో సమావేశం నిర్వహించుకుంటున్నాం. ప్రతి త్రైమాసికానికి ఒక సమావేశం పెట్టుకుని రాబోయే 3 నెలలు ఏం చేయాలో యాక్షన్ ప్లాన్ రూపొందించుకుంటున్నాం. అధికార యంత్రాంగం ప్రజలకు ఆమోదయోగ్యమైన పాలన అందించడానికి మీరు ప్రయత్నించాలి. గత ఐదేళ్లు రాష్ట్రంలో విధ్వంసమే జరిగింది. దీంతో ప్రజల్లో తీవ్రమైన అసహనం వ్యక్తమైంది. ఎన్నికల్లో కూటమికి 93 శాతం స్ట్రైక్‌రేట్ వచ్చింది. దీనికి కారణం విధ్వంస పాలనను ప్రజలు ఆమోదించలేదు. కూటమి ప్రభుత్వంపై ప్రజలు ఆశలు కూడా ఎక్కువగానే పెట్టుకున్నారు అని అన్నారు.

### - ఆదాయంతోనే సంక్షేమం సాధ్యం

సంక్షేమం, అభివృద్ధి, స్వపరిపాలన అనే మూల స్తంభాలపైనే సుపరిపాలన ఆధార పడి ఉంటుంది. పేదరికం పోయి ప్రజలు సంతోషంగా ఉండాలంటే సంక్షేమ కార్యక్రమాల అమలు తప్పనిసరి. సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయాలంటే తగినంత ఆదాయం రావాలి. అప్పులతో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తే స్థిరంగా కొనసాగవు. గత ప్రభుత్వం రూ.9.74 లక్షల కోట్లు అప్పులు చేసింది. ఆ అప్పులు తీర్చాలి, వాటికి వడ్డీలు కట్టాలి అని అన్నారు.

### - చాలా హామీలు నెరవేర్చాం

అధికారంలోకి వచ్చిన 9 నెలల్లోనే అనేక హామీలు నెరవేర్చాం. దేశంలో ఎక్కడా లేని విధంగా ఫింఛన్‌లు రూ.4 వేలు ఇస్తున్నాం. రూ.200 ఉన్న పింఛన్‌ను 2014లో రూ.2 వేలు చేశాం. ఇప్పుడు రూ.3 వేల నుంచి రూ.4 వేలకు ఒకేసారి పెంచాం. రూ.500 ఉన్న దివ్యాంగుల పింఛన్‌ను రూ.3 వేలు చేశాం. దాన్ని మళ్లీ ఇప్పుడు రూ. 6 వేలకు పెంచాం. కిడ్నీ వ్యాధిగ్రస్తులకు రూ.10 వేలు ఇస్తున్నాం. మంచానికే పరిమితమైనవారికి మానవతా దృక్పదంతో రూ.15 వేలు ఇస్తున్నాం. ఇంతమంచి కార్యక్రమాలు చేస్తున్నప్పుడు ప్రజలకు తెలియజేయాలి. అందుకే ప్రతినెలా 1వ తేదీన పేదల సేవలో కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని తెలిపారు.

### - అన్నా క్యాంటీన్‌లు సందర్శించండి

రాష్ట్రంలో పేదల ఆకలి తీర్చడానికి 204 అన్నా క్యాంటీన్‌లు నెలకొల్పాం. కలెక్టర్‌లు కూడా అన్నాక్యాంటీన్‌లను సందర్శించాలి. దీపం-2 పథకం కింద ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్‌లు ఇస్తున్నాం. ఇచ్చినమాట ప్రకారం చెత్త పన్ను, ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేశాం. మత్స్యకారుల పొట్టగొట్టే 217 జీవో రద్దు చేశాం. గీత కార్మికులకు మద్యం షాపులు 10 శాతం కేటాయించాం. చేనేత వస్త్రాలపై జీఎస్టీ రద్దు చేశాం. మగ్గాలకు 200 యూనిట్లు, మరమగ్గాలకు 500 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందిస్తున్నాం. బీసీ, ఎస్సీలకు ఇంటి నిర్మాణానికి రూ.50 వేలు, ఎస్టీలకు రూ.75 వేలు అదనంగా ఇస్తున్నాం. ఈ వేసవి కాలంలో వడదెబ్బ తగిలి ఎవరూ ప్రాణాలు కోల్పోకూడదు. ఎప్పటికప్పుడు ప్రజలను అప్రమత్తం చేస్తూ జాగ్రత్తలు సూచించాలి. ఎక్కడా తాగునీరు లేదనే మాట రాకూడదు అని తెలిపారు.

### - 2027 కల్లా పోలవరం నిర్మాణం పూర్తి

పోలవరాన్ని కేంద్ర సహకారంతో గాడినపెట్టాం. 2027 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. అమరావతి రాజధాని పనులు కూడా చేపట్టాం. ప్రపంచబ్యాంకు, ఏడీబీ వంటి సంస్థల నుంచి ఆర్థిక సాయం తీసుకుంటున్నాం. అమరావతి సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్. ప్రపంచంలోనే బెస్ట్ మోడల్‌గా అమరావతి అభివృద్ధి చేస్తున్నాం. ప్రజలూ భాగస్వాములయ్యేలా చర్యలు ఉండాలి. నక్కపల్లి స్టీల్ ప్లాంట్ నిర్మాణంలోనూ ఈ తరహా మోడల్స్ చేపట్టాలి. అభివృద్ధిలో ప్రజలను భాగస్వామ్యం చేయడం అమరావతితో ప్రారంభమైంది. అమరావతి రాజధానికి కొత్త రైల్వేలైన్‌తో పాటు, విశాఖ రైల్వేజోన్ సాధించాం అని అన్నారు.

### - ప్రయాణం సాఫీగా సాగేలా రోడ్లు

గత ప్రభుత్వం రోడ్ల మరమ్మతులను పట్టించుకోలేదు. ఎక్కడ చూసినా గోతులే ఉన్నాయి. అందుకే రూ.861 కోట్లతో 20 వేల కి.మీ మేర గుంతలు పూడ్చివేస్తున్నాం. దాదాపు 95 శాతం మేర పనులు పూర్తయ్యాయి. పీఎం సూర్యఘర్ పథకం ద్వారా ఇళ్లపై సోలార్ రూఫ్‌టాప్ ఏర్పాటు చేసుకునేవారికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు సబ్సిడీ ఇస్తున్నాయి. రాష్ట్రంలో 20 లక్షల సోలార్ రూఫ్‌టాప్‌ల ఏర్పాటు లక్ష్యంగా పెట్టుకున్నాం. విద్యా వ్యవస్థను ప్రక్షాళను చేశాం. రూ.4 వేల కోట్లతో 40 వేల పనులను పల్లె పండుగ కార్యక్రమం కింద ప్రారంభించాం. వాటర్ మేనేజ్మెంట్‌పై దృష్టి పెట్టాలి. మే నెలలో తల్లికి వందనం కింద ప్రతి విద్యార్థికి రూ.15 వేలు అందిస్తాం. స్కూళ్లు తెరిచేలోపు అమ్మఒడి అందజేస్తాం. మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో రూ.20వేలు అందిస్తాం. అని తెలిపారు.

### - జీఎస్డీపీ పెరుగుదల తప్పనిసరి

విజన్ అమల్లో రాజకీయ ఒత్తిడిలు తలెత్తకుండా జిల్లాలకు స్థానికేతర అధికారులను జిల్లా ప్లానింగ్ బోర్డు ఛైర్మన్‌గా నియమించాం. జిల్లాల్లో సంపద సృష్టికి ఏం చేయగలుగుతారో ఆలోచించాలి. జీఎస్డీపీ పెరుగుదల ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు పెరుగుతాయి, ప్రభుత్వ ఆదాయం పెరుగుతంది, తద్వారా మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టవచ్చు. రూ.3.27 లక్షల కోట్లతో రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపట్టాం. వచ్చే ఏడాదికి 15 శాతం తగ్గకుండా జీఎస్‌డీపీ సాధించేలా కలెక్టర్‌లు కృషిచేయాలి. 2014-19 మధ్య 13.5 శాతం గ్రోత్ రేట్ ఉంటే 2019-24 మధ్య 10.32 శాతానికి తగ్గింది. 2024-25 మధ్య 12.02 గ్రోత్‌రేట్ సాధించాం. 1 శాతం గ్రోత్ రేట్ పెరిగితే రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. 2047 నాటికి రూ.54.60 లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా పెట్టుకున్నాం. తలసరి ఆదాయం 2023-24 మధ్య రూ.2.66 లక్షల ఉంటే, 2024-25 మధ్య రూ.2.98 లక్షలకు పెరిగింది. స్వర్ణాంధ్ర విజన్‌లో రూ.308 లక్షల కోట్ల ఆర్థిక వ్యవస్థగా ఏపీని ఆవిష్కరించాలనేది మన సంకల్పం అని అన్నారు.

### - వ్యవసాయరంగంపైనా దృష్టి పెట్టాలి

ఏపీ అంటే ఒకప్పుడు అన్నపూర్ణగా పేరుంది. జిల్లాల్లో వ్యవసాయం, దాని అనుబంధ రంగాలపైన దృష్టి పెట్టాలి. మారిన ఆహారపు అలవాట్లకు అనుగుణంగా ఉత్పత్తులు రావాలి. హార్టికల్చర్‌కు సీమలో మంచి అవకాశాలు ఉన్నాయి. సీమలో ఇప్పుడు డెల్టా కంటే మంచి ఆదాయం వస్తోంది. అనంతపురం ఒకప్పుడు కరువు జిల్లాగా మారుతుంది అనుకున్నాం... కానీ హార్టికల్చర్, పరిశ్రమల రాకతో రాష్ట్రంలో 5వ ఆర్థిక వ్యవస్థగా మారింది. సోలార్, విండ్, పంప్డ్ స్టోరేజీ ఎనర్జీ పరిశ్రమలు వస్తున్నాయి. రాబోయే 5 ఏళ్లలో గ్రీన్ ఎనర్జీలో రూ.10 లక్షల కోట్లు పెట్టుబడులు, 7.5 లక్షల ఉద్యోగాలు సాధించేలా ముందుకెళ్తున్నాం. పర్యాటకంలో 20 శాతం గ్రోత్ రేట్ లక్ష్యంగా పెట్టుకున్నాం అని తెలిపారు.

### - బకాయిలు అన్నీ వసూలు చేయాలి

జీఎస్టీపై సమీక్షలు చేసి బకాయిలు వసూలు చేయాలి. పన్ను ఎగవేతదారుల పట్ల కఠినంగా ఉండాలి. స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖను కూడా ప్రక్షాళన చేస్తాం. మున్సిపల్ శాఖలో ఫిర్యాదుల రాకుండా ఉన్నప్పుడే బాగా పనిచేసినట్లు భావిస్తాం. శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు. గంజాయి సరఫరా చేసి, రౌడీయిజం చేసేవారి పట్ల ఉక్కుపాదం మోపండి. శాంతిభద్రతల పరిరక్షణకు కలెక్టర్లు జిల్లా ఎస్సీలతో కలిసి పనిచేయాలి అని ఈ సందర్భంగా అన్నారు.

## ఎమ్మెల్యేల ఫిరాయింపులకు వార్షికోత్సవం పూర్తయిందా.?

ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని బీఆర్ఎస్ నేత పిటిషన్ పై వాదనలు వినిపించారు.

తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేలపై ఏం నిర్ణయం తీసుకుంటారు, ఫిర్యాదులపై 4 వారాల్లో షెడ్యూల్ చేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. కానీ పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నోటీసులు కూడా ఇవ్వలేదు. ధర్మాసనం జోక్యం చేసుకున్నాక నామమాత్రంగా నోటీసులిచ్చారు. మూడు వారాల్లో రిప్లై ఇవ్వాలని ఫిబ్రవరి 13వ తేదీన స్పీకర్ నోటీసులు జారీ చేశారు. నెల రోజులు గడిచినా ఎలాంటి చర్యలు తీసుకోవలేదు. మేం చేసిన ఫిర్యాదుకు ఏడాది గడుస్తున్నా స్పీకర్ షెడ్యూల్ చేయలేదు. యధేచ్చగా ఫిరాయింపులు జరుగుతున్నా, ఫిర్యాదులు అందుకున్న స్పీకర్ చర్యలు తీసుకోవడం లేదని' కౌశిక్ రెడ్డి పిటిషన్ పై సీనియర్ లాయర్ సుందరం వాదనలు వినిపించారు.

### - పలానా సమయంలో తేల్చాలని తీర్పులు చెప్పలేమన్న ధర్మాసనం

ఫిర్యాదు వచ్చి ఎన్ని రోజులు అవుతుందని ధర్మాసనం ప్రశ్నించింది. కాలయాపన చేసే విధానాలు మానుకోవాలని, ఎమ్మెల్యేల పదవీకాలం పూర్తయ్యేవరకు కాలయాపన చేస్తారా అంటూ సుప్రీంకోర్టు జడ్జి జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం ప్రతివాదులను ప్రశ్నించింది. ఇలాంటి కేసుల్లో రాజ్యాంగ ధర్మాసనాలు కొన్ని తీర్పులు ఇచ్చాయని, ఫిర్యాదులపై పలానా సమయంలో తేల్చాలని తీర్పులు చెప్పలేమని జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం పేర్కొంది. ఉన్నత ధర్మాసనాల తీర్పులను తిరిగి రాయలేమని, వాటిని కాదని ఈ అంశంలో ఎలా ముందుకు వెళ్లగలమని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్‌లో తెలంగాణ ప్రభుత్వం, స్పీకర్, అసెంబ్లీ కార్యదర్శి, పార్టీ మారిన ఎమ్మెల్యేలు ప్రతివాదులుగా ఉన్నారు.

### - పార్టీ మారలేదంటున్న ఎమ్మెల్యేలు..

మరోవైపు ఎమ్మెల్యేలకు గూడెం మహిపాల్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి, దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావులకు, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ లకు సైతం సుప్రీంకోర్టు ధర్మాసనం ఇటీవల నోటీసులు జారీ చేసింది. అయితే తాము పార్టీ మారదలేదని, కొందరు తమపై దుష్ప్రచారం చేస్తున్నారని కొందరు ఫిరాయింపు ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చుకున్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన నోటీసుల గడువు ముగిసినా స్పందించకపోవడంతో స్పీకర్ మార్చి 25లోపు వివరణ ఇవ్వాలని సూచించింది. కానీ ఎమ్మెల్యేలపై ఏం చర్యలు తీసుకున్నారు, పిటిషన్లపై స్పీకర్ వైఖరిపై సుప్రీంకోర్టు అసంతృప్తి వ్యక్తం చేసింది.

## ఎంఎంటీఎస్ అత్యాచార ఘటన కేసులో పురోగతి

లేకుండా పోయిందని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా అత్యాచార ఘటనపై కీలక అప్డేట్ వ్చచింది. ఈ కేసులో పోలీసులు పురోగతి సాధించారు. ఎంఎంటీఎస్ ట్రెయిన్‌లో అత్యాచారయత్నం కేసును పోలీసులు ఛేదించారు. అమ్మాయిపై అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తిని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. మేడ్చల్ జిల్లా గౌడవెల్లికి చెందిన జంగం మహేష్ అనే యువకుడు ఆమెపై అత్యాచారానికి పాల్పడినట్లు గుర్తించారు. తల్లిదండ్రులు చనిపోవడంతో ఒంటరిగా ఉంటున్న మహేష్ గంజాయికి బానిసై నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో ఈనెల 23న ఎంఎంటీఎస్ ట్రైన్ ఎక్కిన మహేష్ ఒంటరిగా ఉన్న అమ్మాయిపై అఘాయిత్యం చేసేందుకు ప్రయత్నించాడు. అతడి బారి నుంచి తప్పించుకునే క్రమంలో ట్రైన్ నుంచి దూకి ఆమె తీవ్రంగా గాయపడింది. మహేష్ ఫోటోను ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న అమ్మాయికి చూపించగా నిందితుడు అతడే అని గుర్తించినట్టుగా తెలిసింది. దీంతో పోలీసులు మహేష్‌ను అదుపులోకి తీసుకొని ప్రశ్నిస్తున్నారు. కాగా, ఈ కేసుపై రైల్వే పోలీస్ ఎస్పీ చందన దీప్తి స్పందించారు. సోమవారం బాధితురాలని పరామర్శించిన ఎస్పీ అనంతరం మీడియాతో మాట్లాడారు. మహిళల కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కిన దుండగుడు ఒంటరిగా ఉన్న బాధిత యువతి వద్దకు వచ్చి ఆమెను గట్టిగా పట్టుకున్నట్లు చెప్పారు.

అనంతరం ఆమెను తన గదికి రావాలని కోరగా ఒప్పుకుంటే వదిలేస్తాడేమో అని భావించి ఆమె సరే అన్నట్లు తెలిపారు. అప్పటికి వదిలేసినప్పటికీ తనను ఏమైనా చేస్తాడేమోనన్న భయంతో రన్నింగ్ ట్రైన్ నుంచి దూకినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఆమెకు ఆసుపత్రిలో చికిత్స అందుతోందని ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదని డాక్టర్లు తెలిపినట్లు ఎస్పీ చందన దీప్తి తెలిపారు.

## డిజిటల్ అరెస్టుల కట్టడికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది

వాట్సాప్ ఖాతాలను నిలిపివేసినట్లు కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ లోక్‌సభలో వెల్లడించారు. నకిలీ పత్రాలతో సిమ్ కార్డులు పొంది డిజిటల్ మోసాలకు పాల్పడుతున్న వారి ఆగడాలను అరికట్టేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని బండి సంజయ్ తెలిపారు. అంతేకాకుండా, 2,08,469 ఐఎమ్ఈఐలను కూడా ప్రభుత్వం నిలిపివేసిందని అన్నారు. ప్రతి ఫోన్‌కు కేటాయించే ప్రత్యేక సంఖ్య ఐఎమ్ఈఐ అని, డిజిటల్ అరెస్టుల కోసం వినియోగిస్తున్న 3,962 స్కైప్ ఐడీలను, 83,668 వాట్సాప్ ఖాతాలను భారత సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ గుర్తించి బ్లాక్ చేసిందని వివరించారు.

2021లో సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ఏర్పాటైందని, దీని ద్వారా ఇప్పటివరకు 13.36 లక్షలకు పైగా ఫిర్యాదులు అందాయని, సుమారు రూ. 4,386 కోట్లు కాపాడగలిగామని పేర్కొన్నారు. మహిళలు, చిన్నారులే లక్ష్యంగా జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించామని బండి సంజయ్ తెలిపారు. డిజిటల్ నేరాలకు సంబంధించి ఫిర్యాదు చేయడానికి సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ అందుబాటులో ఉందని, దీని ద్వారా వచ్చిన ఫిర్యాదులను పరిగణనలోకి తీసుకుని పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేస్తారని, సంబంధిత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని అధికారులు చర్యలు చేపడతారని వివరించారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్లో మరో మృతదేహం వెలికితీత

కిందట టన్నెల్ బోరింగ్ మేషిన్ ఆపరేటర్ మృతదేహాన్ని వెలికితీశారు. అప్పటినుంచి సహాయక చర్యలు కొనసాగించగా మంగళవారం రెండో మృతదేహం ఆనవాళ్లు గుర్తించి రెస్క్యూ టీమ్ తీవ్రంగా శ్రమించి మరో మృతదేహాన్ని వెలికితీసి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మరో ఆరుగురి మృతదేహాలు వెలికి తీసేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. కన్వేయర్ బెల్ట్ కు 50 మీటర్ల దూరంలో మృతదేహం లభ్యమైంది. మినీ హిటాచి తో మట్టి తవ్వుతుండగా మృతదేహం ఆనవాళ్లు కనిపించగా కొన్ని గంటలపాటు శ్రమించి టీమ్ వెలికితీసింది. కాగా, ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం జరిగి ఇప్పటికే నెల రోజులు గడిచిపోయింది. గత నెల 22న ప్రమాదం జరగ్గా అందులో చిక్కుకున్న 8 మంది ఆచూకీ కోసం దేశంలోనే అన్ని ప్రముఖ రెస్క్యూ టీంలను రంగంలోకి దింపారు. ఆర్మీ. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, సింగరేణి, ర్యాట్ హోల్ మైనర్స్, కేరళ కేడావర్ డాగ్స్ స్క్వాడ్ వంటి వాటితో రెస్క్యూ చేపట్టారు. గత 15 రోజుల క్రితం గురుప్రీత్ సింగ్ అనే కార్మికుడి మృతదేహం లభ్యమైంది.

అప్పటి నుంచి తవ్వకాలు చేపడుతున్నా ఎలాంటి పురోగతి లభించలేదు. టన్నెల్ లోపల ప్రమాదకర పరిస్థితులు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. భారీగా మట్టి పేరుకుపోవటం, నీటి ఊట ఉండటంతో సహాయక చర్యలకు ఆటంకం ఏర్పడిందని అంటున్నారు. అయితే టన్నెల్ ప్రమాద ఘటనలో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. ప్రమాదం జరిగిన ఏడు నిమిషాల్లోనే అందులో చిక్కుకున్న 8 మంది కార్మికులు మృతి చెంది ఉంటారని అధికారులు వెల్లడించారు. కనీసం వారి మృతదేహాలైనా కుటుంబ సభ్యులకు అందించాలన్న ఉద్దేశ్యంతో తవ్వకాలు జరుపుతున్నట్లు చెప్పారు. ఇక ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో రెస్క్యూ ఆపరేషన్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం అధికారులు, మంత్రులతో సమీక్ష నిర్వహించారు.

టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉందని, అది కూలిపోయే అవకాశం కూడా ఉందని అధికారులు సీఎంకు చెప్పినట్లు తెలిసింది. కాగా, అందులో చిక్కుకున్న వారి మృతదేహాలను బయటకు తీసేందుకు ప్రత్యామ్నాయ మార్గాలు అన్వేషించాలని సీఎం అధికారులను ఆదేశించిటన్లు సమాచారం.

## నూతన బోర్ పాయింట్ కు శంకుస్థాపన చేసిన
## మున్సిపల్ చైర్ పర్సన్: మండవ కృష్ణకుమారి



నందిగామ (ప్రశ్న న్యూస్)పట్టణం ప్రభుత్వ విప్ , తంగిరాల సౌమ్య సహకారంతో 6 వ వార్డు పరిధిలో మున్సిపల్ చైర్ పర్సన్ మండవ కృష్ణకుమారి నూతనంగా ఏర్పాటుచేసిన బోరు పాయింట్ ను కొబ్బరికాయను కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏచూరి రామకృష్ణ , ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ , తెదేపా నాయకులు ఇమామ్ జానీ , ఆరో వార్డు నాయకులు ఇమామ్ , యరగాని కోటేశ్వరమ్మ , మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మా అరకు కాఫీ భలే రుచి

### - ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి




ఢిల్లీ ( ప్రశ్న న్యూస్)మా అరకు కాఫీ భలే రుచి, వాసన, చిక్కధనమని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. మంగళవారం భారత పార్లమెంట్ భవనం ఆవరణలో ఏర్పాటు చేసిన అరకు కాఫీ స్టాల్స్‌ను నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తోటి టీడీపీ ఎంపీ లతో కలిసి సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరకు ప్రాంతానికి ప్రత్యేకమైన ఈ కాఫీ అద్భుతమైన రంగు, రుచి, చిక్కదనతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని, ఆంధ్రప్రదేశ్ కు చెందిన ఆదివాసీ రైతుల కృషితో తయారైన ఈ కాఫీ గింజలు దేశ, ప్రపంచం వ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ పై శిక్షణ



పార్వతీపురం (ప్రశ్న న్యూస్)గ్రామీణ స్థాయిలో మెరుగైన వైద్య సేవలు అందజేసేందుకు సమగ్ర ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ సి పి హెచ్ సి శిక్షణా పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేయాలని వైద్యారోగ్యశాఖ జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు సూచించారు. వైద్యాధికారులు,సిహెచ్ఓ లకు బ్యాచ్ ల వారీగా నిర్వహించిన రీ ఓరియంటేషన్ శిక్షణా కార్యక్రమంలో మంగళవారం స్థానిక ఎన్జీఓ హోమ్ లో డాక్టర్ జగన్మోహన్ పలు ఆరోగ్య అంశాలపై శిక్షణ ఇచ్చారు. నోటి సంబంధిత వ్యాదులు, చెవి, ముక్కు,గొంతు,దృష్టి సమస్యలు, మానసిక ఆరోగ్యం, రుగ్మతలు,నరాల సంబంధిత వ్యాదులు,వృద్ధుల ఆరోగ్య సంరక్షణ,అత్యవసర ప్రాథమిక వైద్యం పై వివరించారు. పలు రకాల వ్యాదులకు గల మూల కారణాలు, క్షేత్ర స్థాయిలో వాటిని సులభంగా గుర్తించే విధానం,చికిత్స,పర్యవేక్షణ, నివారణ చర్యలపై వివరించారు.ఆరోగ్య కేంద్రాల్లో,క్షేత్ర స్థాయిలో నూ వైద్య సేవలు మరింతగా విస్తృతం చేసి ప్రజారోగ్యం మెరుగుకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రోగ్రాం అధికారులు డా పిఎల్. రఘుకుమార్, డా ఎం. వినోద్ కుమార్,కార్యాలయ సిబ్బంది జగన్నాథం,యోగీశ్వరరెడ్డి,సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో అగ్ని ప్రమాదాలు, ట్రాఫిక్ జామ్ లు

అలాగే వర్షాకాలంలో వరద ముప్పు నివారణతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూడటానికి ట్రాఫిక్, హైడ్రా, జీహెచ్ఎంసీ అధికారులతో మరో కమిటీ వేయాలని ఇరు కమిషనర్లు నిర్ణయం తీసుకున్నారు. ఈ రెండు కమిటీలు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అధికారుల సమన్వయంతో సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని సూచించారు. అగ్ని ప్రమాదాలు ఏ ప్రాంతంలో ఎక్కువ జరుగుతున్నాయి, ఎందుకు జరుగుతున్నాయనే విషయాలను తెలుసుకోవడమే కాకుండా ఆయా ప్రాంతాల్లో అవగాహన కల్పించాలని తెలిపారు.

### - వరద నీరు సాఫీగా సాగేందుకు చర్యలు

ప్రమాదాలు ఎక్కువ జరుగుతున్న ప్రాంతం నుంచే తనిఖీలు ప్రారంభించి, వారిని అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు. నివాసాలు, వాణిజ్య సముదాయాల యజమానులు నిబంధనలు పాటిస్తున్నారా? లేదా? తనిఖీ చేయాలని ఆదేశించారు. అలాగే నగరంలో వరద ముప్పు ఉన్న 141 ప్రాంతాలను ఇప్పటికే గుర్తించిన అధికారులు, వరద నివారణకు తీసుకున్న చర్యలపై ఇరువురు కమిషనర్లు సమీక్షించారు. అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాలాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, కల్వర్టులు, నాలాలు, క్యాచ్‌మెంట్ ప్రాంతాల్లో వరద నీరు సాఫీగా సాగేందుకు తీసుకోవాల్సిన చర్యలపై సమాలోచనలు చేశారు. క్యాచ్‌మెంట్ ప్రాంతాలను గుర్తించి వరద నీరు దగ్గరలో ఉన్న చెరువుల్లోకి చేరేలా చూడాలని సూచించారు. జోనల్ స్థాయి కమిటీలు అక్కడి సమస్యకు సమాధానం చెప్పేలా ఉండాలని ఆదేశించారు. సమస్యపై పూర్తి అవగాహన ఉంటే పరిష్కారానికి చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. ఎక్కడికక్కడ అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉంటూ నగరంలో వరద ముప్పుతో పాటు అగ్నిప్రమాదాలను నివారించాలని ఆదేశించారు.

# విడదల రజినీకి బిగుస్తున్న ఉచ్చు

శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ పైన లిఖితపూర్వకంగా ఫిర్యాదు ఇచ్చారని ఆయన పేర్కొన్నారు. శ్రీ లక్ష్మీ బాలాజీ స్టోన్ క్రషర్స్ అక్రమ మైనింగ్ చేస్తోందని, ప్రభుత్వానికి పన్నులు చెల్లించకుండా ఎగవేస్తోందని, దీనిపైన తగిన చర్యలు తీసుకోవాలని విడదల రజిని కోరారని ఆయన తెలిపారు. విడదల రజిని చేసిన ఆరోపణల పైన ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో తాను ప్రాథమికంగా రహస్య విచారణ చేయించారని పేర్కొన్నారు. అయితే స్టోన్ క్రషర్ యాజమాన్యం నాటి టిడిపి నేతకు చెందిన సానుభూతిపరులదని వారితో విడదల రజనీకి రాజకీయ శత్రుత్వం ఉండడం వల్ల ఆమె తమ పైన ఒత్తిడి తెచ్చారన్నారు.

నాడు రజిని ఫిర్యాదు మేరకు తాము తనిఖీలు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. అయితే విడదల రజని తమకు చేసిన ఫిర్యాదుకు సంబంధించిన ముఖ్యమైన పత్రాలు కార్యాలయం నుంచి మాయమయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఇక విజిలెన్స్ ఫైల్స్ కూడా ట్యాంపరింగ్ చేసి కొన్నింటిని తొలగించినట్టుగా జాషువా తెలిపారు. ఇక తాజాగా జాషువా ఇచ్చిన లిఖితపూర్వకమైన స్టేట్మెంట్ తో విడదల రజిని మెడకు ఉచ్చు బిగిసినట్టుగా తెలుస్తుంది. మరి ఈ వ్యవహారంలో ముందు ముందు ఏం జరగబోతుందో తెలియాల్సి ఉంది.

# లైన్ డిపార్ట్మెంట్లు సమన్వయంతో వ్యవహరిస్తూ సీజనల్ వ్యాధులను నియంత్రించాలి

**- తగినన్ని నిధులు ఇస్తాము,**
**సీజనల్ వ్యాధులు ప్రబలటానికి వీల్లేదు**
**- అవసరమైన చోట్ల డ్రోన్ల సహాయాన్ని వినియోగించుకోవాలి**
**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు**




అమరావతి (ప్రశ్న న్యూస్)సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అధికారులు తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, అవసరమైతే తగినంత మొత్తంలో నిధులను మంజూరు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన జిల్లా కలెక్టర్ సమావేశంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అంశంపై ఆయన మాట్లాడుతూ గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని దోమల ద్వారా సంక్రమించే మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలే ప్రాంతాలలో ముందుగానే గుర్తించి, ఆయా ప్రాంతాల్లో యాంటీ లార్వల్ ఆపరేషన్లను విస్తృతంగా నిర్వహించాలన్నారు. మనుషులు వెళ్లలేని ప్రాంతాల్లో డ్రోన్ల ను వినియోగిస్తూ పిచికారి చేయించాలన్నారు. మానవ తప్పిదాల వల్ల ఈ వ్యాదులు ఎక్కువగా ప్రబలే అవకాశం ఉన్నందున మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ శాఖలు ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ఇటువంటి కేసు ప్రబలినా ఆ కేసు పై విచారణ జరిపించి అందుకు బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తాగునీరు కలుషితం ద్వారా వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని, తాగునీరు కలుషితం కాకుండా తగు ముందస్తు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.50 లక్షల బోర్లు ఉన్నాయని, వాటన్నిటిని ముందుగానే ఫ్లష్ అవుట్ చేయించాలన్నారు. అయినప్పటికీ త్రాగునీరు కలుషితానికి అవకాశం ఉంటే, ఆయా బోర్లను వెంటనే తొలగించి వాటి స్థానంలో నూతన బోర్లను ఏర్పాటు చేయాలన్నారు. ఎక్కడ నీరు కలుషితం కావడానికి వీల్లేదని, ఇందుకై ప్రోటోకాల్ ప్రకారం ఎస్ఓపిని పటిష్టంగా అమలుపరచాలని ఆదేశించారు.

అదేవిధంగా త్రాగునీటి పైపుల లీకేజీకి ఏ మాత్రం అవకాశం లేకుండా చూడాలని, ప్రత్యేకించి మురుగునీరు, వర్షపు నీటికి త్రాగు నీటి సరఫరా పైపులు ఏమాత్రం ఎక్స్పోజ్ కాకుండా తగు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. త్రాగు నీటి వనరులన్నిటిని ముందుగానే క్లోరినేషన్ చేసుకునే అంశంపై మున్సిపాలిటీ మరియు పంచాయతీరాజ్ శాఖలు ప్రణాళిక బద్ధంగా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పరిపాలన పరమైన లోపాల వల్లే సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని,అందుకు ఏ మాత్రం అవకాశం లేకుండా అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. అవసరమైన నిధులను తగినంత మొత్తంలో మంజూరు చేస్తామని, తాగునీరు మాత్రం కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు.ఆహారం కూడా కలుషితం కాకుండా చూడాల్సిన బాధ్యత మన పై ఉందని, ఇందుకు వ్యవసాయ, పౌరసరాలు, ఆరోగ్య శాఖల మంత్రుల బృందం ఈ అంశాన్ని ఇప్పటికే పర్యవేక్షిస్తున్నది అన్నారు. సురక్షితమైన ఆహార సరఫరా అంశాన్ని కూడా ఈ బృందమే పర్యవేక్షించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.ఈ మూడు నెలల పాటు వడదెబ్బకు ఎక్కువగా గురి అయ్యే అవకాశాలు ఉన్నందున, ఈ విషయంలో అధికారులు ప్రత్యేక దృష్టి సాటించాలన్నారు. చల్లని నీటిని సరఫర చేసే చలివేంద్రాలను పెద్ద యెత్తున ఏర్పాటు చేయాలని, అవసరమైన చోట ఓఆరెస్ ప్యాకెట్లను, మజ్జిగ ప్యాకెట్లు కూడా సరఫరా చేయాలన్నారు. బహిరంగ మలవిసర్జనకు ఏ మాత్రం లేకుండా, వ్యక్తిగత టాయిలెట్లు ఉపయోగించుకునేలా చైతన్య పరచాలని, అవసరమైన చోట్ల వ్యక్తిగత టాయిలెట్స్ ను వెంటనే మంజూరు చేసి వాటి నిర్మాణాలను కూడా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ఆరోగ్య, వైద్య %ఒ% కుటుంబ సంక్షేమ శాఖ స్పెషల్ సి ఎస్ శ్రీ ఎమ్. టి. కృష్ణ బాబు మాట్లాడుతూ ఆయా శాఖపరంగా సీజనల్ వ్యాధుల నియంత్రణ తీసుకున్న చర్యలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు

## వచ్చే ఖరీఫ్ సీజన్ ప్రారంభమయ్యే నాటికి
# కౌలుచట్టాన్ని తీసుకురావాలి

**పి.జమలయ్య, ప్రధాన కార్యదర్శి**
**ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం**



అమరావతి (ప్రశ్న న్యూస్)రాష్ట్రప్రభుత్వం ఈ ఏడాది కుడా కౌలుచట్టం తీసుకు రాకుండా కౌలురైతులను నట్టింట ముంచిందని ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు ధ్వజమెత్తారు.నూతన కౌలురైతుల చట్టం వెంటనే తీసుకురావాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కౌలురైతులసంఘం ఆధ్వర్యంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్య, ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యలమందారావు,ఎన్టీఆర్ జిల్లా కౌలురైతుల అధ్యక్షులు బుడ్డి రమేష్, ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరావు,కౌలురైతులసంఘం నాయకులు నిమ్మగడ్డ వాసు తదితరుల ప్రతినిధి బృందం ఈ రోజు ఎన్టీఆర్ జిల్లా, ఇబ్రహీంపట్నం మండలం,గుంటుపల్లి గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ రోహిత్ కుమార్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు.ఈ వినతి పత్రాన్ని రాష్ట్రవ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చెన్నాయుడుకు పంపించాలని కోరారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్రప్రధాన కార్యదర్శి పి.జమలయ్య మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే కౌలురైతులకు భూ యజమాని ప్రమేయం లేకుండానే నేరుగా కౌలురైతులను గుర్తించి సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేస్తామని, అందుకు నూతన కౌలుచట్టం తీసుకొస్తామని వాగ్దానం చేశారన్నారు.ఊరు, ఊరు తిరిగి ప్రచారం చేశారన్నారు.గద్దెనెక్కి 10నెలలు గడచిన ఇంతవరకు కౌలుచట్టం తీసుకు రాకుండా నమ్మి ఓట్లు వేసినా కౌలురైతులను దగా చేసిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ ప్రాంతాల్లో భూ యజమానులతోనూ మరియు కౌలురైతులతో 7 ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించారనీ కానీ కౌలుచట్టం ఇంతవరకు రూపు దాల్చలేదన్నారు. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాలు పూర్తయ్యలోపు కౌలు చట్టం తీసుకొస్తామని అసెంబ్లీలో వ్యవసాయ శాఖమంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు హామీనిచ్చారని కానీ బడ్జెట్ సమావేశాలు పూర్తయిన ఇంతవరకు దిక్కులేదన్నారు. ఖ రీ ఎ , ౦ బీ పూర్తయ్యాయని,రెండు బడ్జెట్ ల స వ ా ఎ ె శ ా ల అయిపోయినప్పటికీ కౌలుచట్టం తీసుకు రాకుండా కాలయాపన చేయడం దుర్మార్గమన్నారు. గత ఖరీఫ్ సీజన్లోనే కౌలుచట్టం గురించి ప్రశ్నిస్తే ఈ యాడాదిలోనే చట్టం తీసుకొస్తామని అనేక సార్లు పత్రికా ముఖంగా చెప్పారు. అయినా ఇంతవరకు అతి గతి లేదని దీనివల్ల గతేడాది వాస్తవసాగుదారులైన కౌలురైతులు కౌలుగుర్తింపు కార్డులు పొందలేకపోయారని అందువలన ఇ-పంటలో నమోదు చేసుకోలేకపోయారని దీంతో వరదలు, తుఫానులు సంభవించి పంటలు దెబ్బతిని నష్టపోయిన కౌలురైతులు ఇన్ పుట్ సబ్సిడీలు పొందలేకపోయారన్నారు. రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్నీడి యల్లమందారావు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో కౌలురైతులు తమ పంటలను అమ్ముకునే వెసులబాటు లేకుండా పోయిందన్నారు.కౌలురైతుల సంఘం జిల్లా అధ్యక్షులు బుడ్డి రమేష్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నగదు బదిలీ పథకాలు కూడా అందడం లేదన్నారు. ఏప్రిల్ 1వ తేదీ నుంచి రాబోయే సంవత్సరానికి కౌలు గుర్తింపు కార్డు జారీ చేయటానికి షెడ్యూల్ ప్రకటిస్తారని కాబట్టి ఆర్డినెన్స్ రూపంలోనైనా తక్షణమే కౌలురైతులరక్షణ, సంక్షేమానికి నూతన కౌలుచట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. కౌలురైతుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెయ్యల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించి భూ యజమాని ప్రమేయం లేకుండానే కౌలురైతులను గుర్తించి సులభంగా గుర్తింపు కార్డులు జారీ చేయాలని కోరారు. భూ యజమాని తీసుకునే రుణంతో సంబంధం లేకుండా గుర్తింపు కార్డు కలిగిన ప్రతి కౌలు రైతుకి స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ప్రకారం పంట రుణాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. భూసారాన్ని పెంచడానికి సాయిల్ టెస్ట్ ఆధారంగా సూక్ష్మ పోషకాలను 90 శాతం సబ్సిడీతో కౌలురైతులకు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలురైతుల సంఘం జిల్లా నాయకులు నిమ్మగడ్డ వాసు, నిమ్మగడ్డ పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

# బాలానగర్‌లో హిట్ అండ్ రన్.

**హైదరాబాద్** బాలానగర్‌లో కారును మద్యం మత్తులో నడిపించి కీర్తి (19)అనే యువతిని ఢీ కొట్టిన ఘటన జరిగింది.బాలా నగర్ పోలీస్ స్టేషన్ పరిధి ఐడిపిఎల్ చౌరస్తా లో మద్యం మత్తులో (ఫార్చునర్) కారు ను డ్రైవ్ చేస్తూ యువతి ని ఢీ కొట్టాడు. ఆక్సిడెంట్ చేసి కారును ఆపకుండా అతివేగంతో వెళ్లిపోయాడు.

సిగ్నల్ వద్ద గల ట్రాఫిక్ పోలీసులు అలెర్ట్ అయ్యారు. ఫతే నగర్ సిగ్నల్ లో కారును ఆపి డ్రైవర్ ను అదుపులోకి తీసుకున్నారు. మద్యం మత్తులో ఆక్సిడెంట్ చేసిన వ్యక్తి బల్కం పెట్ కు చెందిన గొగం అనిల్(35)గా గుర్తించారు. యువతి తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలా నగర్ పోలీసులు కేసు నమోదు చేసారు.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి
# దిష్టిబొమ్మ దహనం

**రంగారెడ్డి** హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత పై ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో గిరిజన సంఘాల ప్రతినిధులు సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు.ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి అశోక్ రాథోడ్, సుధీర్ రెడ్డి రాజకీయంగా పనికిరాడు అని అసలు ఎమ్మెల్యే పదవికి అనర్హుడు అని గిరిజన ఆదివాసి నాయకుడు అశోక్ రాథోడ్ అన్నారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆమెపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై నిరసనగా ఐస్ సదన్ డివిజన్ చంపాపేట్ ప్రధాన రోడ్ పై ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి దిష్టిబొమ్మ దానం చేశారు, అనంతరం గిరిజన నాయకులు మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి మహిళలను అగౌరపరిచే విధంగా మాట్లాడడం సుధీర్ రెడ్డికి సరికాదని ఆయన అన్నారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడ అని అన్నారు.తను చేసిన వ్యాఖ్యలకు నైతికంగా బాధ్యత వహించి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా అతనిపై చర్యలు తప్పవని కఠినమైన శిక్ష పడే వరకు మేము పోరాడుతూనే ఉంటామన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ జిల్లాలో రాజీవ్ రహదారిపై ఆశా వర్కర్లు ధర్నా... ఫిక్స్ వేతనం 18వేలు చెల్లించాలని డిమాండ్

**కరీంనగర్** కరీంనగర్ జిల్లాలో ఆశ వర్కర్లు రోడ్డెక్కారు. ఫిక్స్ వేతనం 18 వేలు చెల్లించాలని ధర్నా రాస్తారోకో చేశారు. గత కొద్దిరోజులుగా నిరసన ఆందోళన చేస్తున్న ఆశ వర్కర్లు తిమ్మాపూర్ మండల కేంద్రంలో రాజీవ్ రహదారిపై ధర్నా రాస్తారోకో చేశారు. గత నాలుగు రోజులుగా ధర్నా చేస్తున్నా అధికారులు ఎవరూ పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఫిక్స్ వేతనం 18 వేలు చెల్లించి, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆర్‌ఓబి నిర్మాణంలో అడ్డంకులు
# ఆదిగమించడానికి చర్యలు

**గుడివాడ మార్చి 25:** గుడివాడలో ఆర్‌ఓబి నిర్మాణ పనులు వేగవంతంగా జరిగేలో చర్యలు తీసుకుంటున్నామని....పూర్తి స్థాయిలో పట్టణంలోని రోడ్ల అభివృద్ధికి సన్నాహాలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ పట్టణం రాజేంద్రనగర్ లోని తన స్వగృహంలో జాతీయ రహదారుల అథారిటీ అధికారులతో....ఆర్‌ఓబి నిర్మాణ పనులపై ఎమ్మెల్యే రాము రివ్యూ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా గుడివాడ పట్టణంలోనీ ప్రధాన రహదారుల అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే రాము సమీక్షించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల పురోగతిని అధికారులు ఎమ్మెల్యే రాముకు వివరించారు. అనంతరం ఎమ్మెల్యే రాము మీడియాతో మాట్లాడారు.... గుడివాడ పట్టణంలో జరుగుతున్న రైల్వే గేట్లపై నిర్మాణ పనులు ముమ్మరంగా జరుగుతున్నాయన్నారు.రైల్వే గేట్ల పై ప్రాంతంలో... ఆ శాఖ అనుమతులు రాకపోవడంతో నిర్మాణ పనులు ఇప్పటివరకు ప్రారంభం కాలేదన్నారు. రైల్వే శాఖ నుండి సాంకేతిక అనుమతులు వచ్చాయని,ఇతర అనుమతులు మంజూరుకు కృషి చేస్తున్నామన్నారు. ప్రధానంగా గేట్ల పై బ్రిడ్జి నిర్మాణ పనులు మొదలు పెట్టిన తర్వాత.... అత్యధిక రోజులు గేట్లు మూయాల్సి వస్తుందని, గేట్ల మూసి ఉంచే రోజులను తగ్గించడమే కాక, వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ముఖ్యంగా చివరి దశకు చేరుకున్న 216 జాతీయ రహదారిని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నట్లు చెప్పారు.అండర్ పాస్ నిర్మాణ పనులు కూడా త్వరగతిన జరిగేలా కృషి చేస్తున్నామని... ఆర్‌ఓబి నిర్మాణం పూర్తి కావడానికి ఉన్న అడ్డంకులను ఒక్కొక్కటిగా అధిగమిస్తూ వేగవంతంగా నిర్మాణ పనులు జరిగేలా అన్ని విధాలుగా ప్రయత్నిస్తున్నట్లు ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.

## డ్రాంక్ , డ్రైవ్ లో ఏడు గురికి రెండు రోజుల జైలు శిక్ష



సిరికొండ (ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలంలో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగి వాహనాలు నడిపిన ఏడుగురు వ్యక్తులకు ఆర్మూర్ మెజిస్ట్రేట్ పెద్ద వాల్గోట్ గ్రామానికి చెందిన గొల్లపురం గంగారం, వడ్డేటి రాజేందర్, తాళ్లరామడుగు గ్రామానికి చెందిన లింబాద్రి,రాజు, ధర్పల్లి గ్రామానికి చెందిన భూక్య శ్రీనివాస్, ఇందల్వాయి గ్రామానికి చెందిన సంపత్, దుబ్బాక గ్రామానికి చెందిన కర్రోళ్ల గోపి లకు రెండు రోజులు జైలు శిక్ష విధించడం అయినది. ఇకపై ఎవరైనా బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం కానీ మద్యం త్రాగి వాహనాలు నడిపిన గాని కఠిన చర్యలు తీసుకుంటామని సిరికొండ ఎస్సై ఎల్ రామ్ తెలిపారు.

## జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి కృషి జరుగుతోంది

- సంఘాలకతీతంగా అర్హులైనవారందరికి న్యాయం చేస్తాం
- సాంకేతిక సమస్యను అధిగమించేందుకు ప్రతినిధి బృందంగా రాష్ట్ర పెద్దలను కలుద్దాం
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా



కొత్తగూడెం (ప్రశ్న న్యూస్) జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల మంజూరికి స్థానిక శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు కృషి చేస్తున్నారని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా అన్నారు. ఇండ్లస్థలాలు మంజూరు చేయాలని కోరుతూ పాత కలెక్టరేట్ కార్యాలయం సమీపంలో జర్నలిస్టులు చేపట్టిన వంటా వార్పు నిరసన శిబిరాన్ని సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ జర్నలిస్టుగా పనిచేసిన కూనంనేని వారి ఇబ్బందులేంటో తెలుసని గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించండం జరిగిందని గుర్తు చేశారు. సంఘాలకతీతంగా అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం మంజూరయ్యేలా చర్యలు తీసుకుంటామని, ఇప్పటికే స్థలాన్ని గుర్తించడం జరిగిందని తెలిపారు. స్థలాల కేటాయింపులో సాంకేతిక సమస్యలుంటే ప్రతినిధిబృందంగా కూనంనేని నేతృత్వంలో ప్రతినిధి రాష్ట్ర పెద్దలకు కలిసి పరిష్కరించుకుందామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి మురళి, కంచర్ల జమలయ్య, గెడ్డాడు నగేష్, మునిగడప వెంకటేశ్వర్లు, భూక్యా శ్రీనివాస్, పట్టణ నాయకులు మాచర్ల శ్రీనివాస్, కె ధర్మరాజు, యూసుఫ్, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణాచారి, నేరెళ్ల శ్రీనివాస్, దుర్గ, సియాద్రి నాగేశ్వర్ రావు, అజీజ్, పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

## శివయ్య సేవలో ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ షితీజ్ బాలి



శ్రీకాళహస్తి (ప్రశ్న న్యూస్) భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ సూచనలతో శ్రీకాళహస్తి ముక్కంటి ఆలయానికి డిల్లీ నుంచి విచ్చేసిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హెడ్క్వార్టర్స్ బిల్డింగ్ కన్స్ట్రక్షన్ కన్వీనర్, ఐ. ఎం. ఏ. ఎంపవర్ వింగ్ జాతీయ కోశాధికారి షితీజ్ బాలి వారితో పాటు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కౌన్సిల్ మెంబరు డాక్టరు దగ్గుమాటి శ్రీహరి శ్రీకాళహస్తీశ్వరా స్వామీ అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. అనంతరం వేద పండితుల చేత ఆశీర్వాదం మరియు తీర్థప్రసాదాలను స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేలాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర సభ్యులు ఎస్వీ రమణ, తొట్టంబేడు మండల అధ్యక్షులు వేడం కృష్ణయ్య, కటికం చెందు రాయల్, మండల యువమోర్చా అధ్యక్షులు సింగమాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో పాల్గొన్న: ఎమ్మెల్యే ప్రవీణ్



అచ్చంపేట (ప్రశ్న న్యూస్ )మండలం రుద్రవరం గ్రామంలో జరిగిన శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రాలతో ఎమ్మెల్యే కి ఆశీర్వచనాలు అందించారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి అనుగ్రహం నియోజకవర్గ ప్రజలు,కూటమి ప్రభుత్వం పై ఉండాలని ఆయన వేడుకున్నారు. వెంకటేశ్వర స్వామి అనుగ్రహంతో రానున్న రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధి,సంక్షేమంలో ముందు ఉండేలా పని చేస్తామన్నారు. కార్యక్రమంలో అచ్చంపేట మండలంలోని కూటమి నాయకులు,రుద్రవరం కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

# ఏందుకు బూడిద కాంట్రాక్ట్ టెండర్

# ఎవరి లాభాల కోసం.?

## కోర్టును ఆశ్రయించిన లారీ యజమానులు



ఇబ్రహీంపట్నం (ప్రశ్న న్యూస్ ) విటిపిఎస్ యాజమాన్యం మాటలు నమ్మి లారీలు కొని మోసపోయాం. ప్రైవేటు సంస్థల చేతుల్లోకి బూడిద వెళితే లారీల ఫైనాన్స్ వాయిదాలు ఎలా కట్టాలి. తమ జీవనోపాధిని దెబ్బతీస్తున్నారంటూ బూడిద తరలింపు లారీ యజమానుల అసోసియేషన్. తమను వీటీపీఎస్ యాజమాన్యం నట్టేట ముంచారంటూ ఆవేదన. నాడు ప్రోత్సహించి, నేడు కాసుల కోసం కక్కుర్తి పడుతుందని ఆరోపణ. స్టేజిలకు స్టేజీలు పెంచుకుంటూ పోతున్నా స్థానికులకు ఉద్యోగాలు ఎక్కడా. ఊసే లేని ప్రారంభ సమయంలోని హామీలు. విటిపిఎస్ నుండి బూడిద చెరువుకు వచ్చే బూడిదలు ఎలా బయటకు పంపాలో తెలియని పరిస్థితిలలో, విటిపిఎస్ యాజమాన్యం స్థానిక లారీ ఓనర్లను బ్రతిమాలి ప్రతిరోజు మూడు ట్రిప్పులు ఉచిత లోడింగ్ ఇస్తామని నమ్మబలుకుతూ, ఈ ప్రాంతంలోని అనేక మంది లారీ ఓనర్లచే లారీలు కోనేలా మాయమాటలు చెప్పి, లారీలు కొనేలా ఉసి కొలిపి, నాడు వారానికి 6 ట్రిప్పులు ఇచ్చిన యాజమాన్యం, వైసిపి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే, కొందరి ధన దాహ అక్రమార్జన కోసం, లారీ ఓనర్లను బలి చేస్తూ, కేవలం వారానికి మూడు చొప్పున ఇచ్చిందని, నేడు చూస్తే సంస్థ స్వలాభాల కోసం కాంట్రాక్టర్లకు బూడిదపై సర్వహక్కులు ఇచ్చేలా పేర్కొంటూ టెండర్లను ఆహ్వానించిందని, ఈ ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని, బూడిద లారీల అసోసియేషన్ కోర్టును ఆశ్రయించింది. ఇబ్రహీంపట్నం పరిసర ప్రాంతంలోని బూడిద కాలుష్యానికి తల్లఢీల్లుతున్న అనేక గ్రామాలలోని రవాణా వ్యవస్థపై ఆధారపడి జీవితమనే నావను బూడిద లారీల రూపంలో నడుపుకుంటూ తానే ఓనరై, తానే డ్రైవరై వచ్చే ఆదాయంతో కుటుంబ పోషణను లారీల ఫైనాన్స్ వాయిదా లను కట్టుకుంటూ జీవితం సాగిస్తున్న లారీ ఓనర్లపై విటీపీఎస్ యాజమాన్యం బూడిదపై సర్వహక్కులను కాంట్రాక్టు రూపంలో ప్రైవేటు సంస్థలకు కట్టబెట్టేలా తీసుకువచ్చిన టెండర్లు గుదిబండలా మారిపోయాయి. ఈనెల చివరి నుండి కాంట్రాక్టు దక్కించుకున్న సంస్థల ఆధీనంలోనికి బూడిదపై సర్వహక్కులు వెళ్ళిపోతే తమ కుటుంబాలు రోడ్డున పడాల్సి వస్తుందని బూడిద రవాణా చేస్తున్న లారీల కుటుంబాలు ఎంతో దిగులు చెందుతున్నాయి. రేపటినుండి కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలో లారీల ఫైనాన్స్ వాయిదాలను ఎలా చెల్లించాలో తెలియక ఏమీ చేయాలో పాలుపోక దిక్కుతోచని స్థితిలో ఆ కాంట్రాక్టు టెండర్ ను నిలిపివేసి తమకు న్యాయం చేయాలని కోర్టును ఆశ్రయించాయి. వీటీపీస్ ను నెలకొల్పే సమయంలో స్థానిక ప్రజల నుండి భూములను సేకరించి ఎంతో విలువైన భూమూలిచ్చిన వారిచేతే ఈనాడు బూడిద తినిపిస్తుందని, ఆనాడు హామీలిచ్చిన ఏ వాగ్దానాన్ని కూడా ఇప్పటికీ కూడా నెరవేర్చలేదని, మల్టీస్పెషాలిటీ హాస్పటల్, కాలుష్య బారినపడకుండా చెట్లు నాటడం, భాధిత ఏడు గ్రామాలలోమూడు నెలలకు ఒకసారి హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు...ఇలా ఎన్నో హామీలను తుంగలో తొక్కారని, ప్రతి సంవత్సరం ఇవ్వవలసిన సీఎస్ఆర్ ఫండ్స్ 30లక్షల రూపాయలకు గానూ అరకొరగా నిధులు విడుదల చేస్తూ, బాధిత గ్రామాల ప్రజలకు బూడిదను తినిపిస్తూ, అనారోగ్యాలను అంటగడుతూ, సంస్థ మాత్రం లాభాలను గడిస్తూ ఉందని మొత్తుకున్నా పట్టించుకునే వారే లేరు. ఒక ప్రాంతానికి, ఒక పరిశ్రమ వస్తే, ఆ పరిశ్రమ ద్వారా ఆప్రాంతంలో ఎన్నో కుటుంబాలు ఉద్యోగాలు పొంది, ఆ ప్రాంతమంతా అభివృద్ధి చెందుతుందని ఆశిస్తారు. కానీ ఇక్కడ స్టేజిలు పెరుగుతున్న ఉద్యోగాలు మాత్రం ఒక్కటైనా దక్కవు. ఈ ప్రాంతం వారికి బూడిదను అంటగడుతూ స్టేజ్ లు పెరిగే కొద్దీ రావలసిన ఉద్యోగాలు ఏమైపోతున్నాయో కూడా ఎవరికి అర్థం కాని పరిస్థితి. ప్రజల వైపు పోరాడాల్సిన రాజకీయ నాయకులు కూడా తమకు ఏ కాంట్రాక్టు దక్కితే బాగుంటుందా? అని ఆలోచించేవారు తప్ప నిజంగా ప్రజల కోసం పోరాడే నాయకులు ఉన్నారా..? అంటూ కూడా ఆవేదనలు వ్యక్తమౌతున్నాయి. నిజంగా అలాంటి నాయకులు ఉంటే సస్యశ్యామలం అవ్వాల్సిన ఈ ప్రాంతం ఇలా ఎందుకు ఉంటుంది అని కూడా ప్రశ్నించుకుంటున్నారు. ఇంతటి పరిశ్రమ ఉన్న ఈ ప్రాంతంలో కుటుంబానికి కనీసం ఒక్కరైనా ఉద్యోగులు ఉండాల్సి ఉండగా కనీసం ఐదు శాతం పీడిత ప్రాంత గ్రామాల ప్రజలకు కూడా ఉద్యోగాలు కల్పించలేని పరిస్థితుల్లో వీటీపీఎస్ ఉంది. బూడిద కాలుష్యం, నీటి కాలుష్యం, గాలి కాలుష్యం పంచభూతాలను కాలుష్య మయం చేసి మరే ప్రాంతంలోని వారికో న్యాయం చేస్తున్న ఈ పరిశ్రమ మన ప్రాంత ప్రజలకు అవసరమా అంటూ కూడా మదనపడే ప్రజలు ఈ ప్రాంతంలో ఉన్నారు. ఈ ప్రాంతంలోని వారు శ్వాసకోశ, కిడ్నీ, లివర్, చర్మ సంబంధిత వ్యాధులతో విజయవాడలోని హాస్పిటల్ కు వెళ్లాల్సి వచ్చి నప్పుడు హాస్పిటల్ వారు వీరికి ఉన్న సమస్య చెప్పగానే మీరు ఇబ్రహీంపట్నం ప్రాంత ప్రజలా? అని అడుగుతున్నారంటే సమస్య తీవ్రత ఎంతగా ఉందో అర్థం చేసుకోవచ్చు. కాలుష్యమేమో మాకా, జీవితంలో వెలుగులేమో మీకా. అంటూ స్థానికులు గగ్గోలు పెడుతున్నారు. గత కొంతకాలంగా అనేక ఉద్యమాలు చేసినా కూడా పరిశ్రమ యాజమాన్యం పెద్దగా చర్యలు తీసుకోకపోవడం బాధకరం. బాధిత గ్రామాల ప్రజలు విటిపిఎస్ యజమాన్యం నిరంకుశ నిర్ణయాలకు వ్యతిరేకంగా ఉద్యమాల బాటపట్టి తాడోపేడో తేల్చుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందనటంలో ఎటువంటి సందేహం లేదు.

## బీసీ కమీషన్ ఛైర్మన్ ను కలిసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా







వేములవాడ,(ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర బీసీ కమీషన్ ఛైర్మన్ జి.నిరంజన్,సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు విచ్చేసిన నేపథ్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కమిషన్ ఛైర్మన్, సభ్యులు సిరిసిల్ల, వేములవాడలో పర్యటించనున్న సందర్భంగా వారు వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా, కలెక్టర్ వారికి పుష్పగుచ్ఛం అందజేశారు. వారి వెంట వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు,తదితరులు ఉన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు గత ప్రభుత్వ వాసనలు ఇంకా పోలేదు

- ఎమ్మెల్యే గళ్ళా మాధవి



గుంటూరు (ప్రశ్న న్యూస్)పశ్చిమ నియోజకవర్గంలో సచివాలయ ఉద్యోగులు గత ప్రభుత్వములో నిర్లక్ష్యంగా ఉన్నట్లు, ఈ ప్రభుత్వంలో ఉండాలంటే కుదరదని, వైసిపి ప్రభుత్వ వాసనలు ఇంకా పోలేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం గుంటూరు 36వ డివిజన్ భాగ్యనగర్ మరియు సాయి నగర్ లో ఎమ్మెల్యే మాధవి మీతోనే నేను - మీవెంటే నేను కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ ఈ రోజు 36వ డివిజన్ లో శివారు కాలనీలు అనేక సమస్యలతో సతమతం అవుతున్నాయి. అన్నారు.ఈ కాలనీలో ప్రజలు రోడ్లు, డ్రెయిన్లు మరియు వీధి దీపాలు, కుక్కల బెడదతో పాటు గంజాయి బ్యాచ్ నుండి తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నట్లు గుర్తించటం జరిగింది.గత వైసిపి ప్రభుత్వ నిర్లక్ష్యంతో పాటు స్థానిక సచివాలయం సిబ్బందే దీనికి ప్రధాన కారణం. అని తెలిపారు. సచివాలయం సిబ్బంది కనీసం విధులకి హాజరు కావటం లేదని, కనీసం కాలువలు కూడా తీయించటం లేదని స్థానిక ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారు. శివారు కాలనీలలో మంచినీటి ఎద్దడి ఉన్నదని గుర్తించాను. వీటి పరిష్కారానికి మున్సిపల్ ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాను అని తెలిపారు.గతంలో అధికారంలోకి వచ్చిన తరువాత ఈ డివిజన్ లో పర్యటించినప్పుడు ఏ పరిస్థితులు అయితే ఉన్నాయి. ఇప్పుడు కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉండటం దురదృష్టకరం అని అన్నారు.సాయి నగర్ లో ఒక వాకింగ్ ట్రాక్ కావాలని స్థానిక ప్రజలు కోరటం జరిగింది. పంచుమర్తి వీరయ్య చౌదరి లైబ్రరీ గత వైసిపి ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిందని, దీనిని వాడుకలోకి తీసుకొనిరావాలని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా, ప్రజలకు ఉపయోగకరమైన లైబ్రరీ పునరుద్ధరణకు కృషి చేస్తానని హామినివ్వటం జరిగింది.అయితే ఈ సమస్యల మీద దృష్టి పెట్టి రానున్న 2 నెలల కాలంలో ఈ సమస్యలను పరిష్కరించటానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మాధవి హామీని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బండారు వెంకటేశ్వరరావు, మానం శ్రీనివాస్, గూడపాటి రమేష్,రోళ్ళ కోటేశ్వరరావు, సంజీవ్ రావు,తావులాల్ నాయక్, శివజ్యోతి, జూజాల రామకృష్ణ, చేబ్రోలు రవి కుమార్, రవిచంద్ర, హరిబాబు, ధూళిపాళ్ల వెంకయ్య, గుర్రం మల్లీశ్వరి, బొల్లినేని రాజారావు, గుర్రం ప్రసాద్, లంకా మాధవి, జనసేన విజయలక్ష్మి, దొండపాటి శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఆసక్తి గల కోర్సులపై దృష్టి సారించాలి.

ఐటిడిఏ పీఓ అశుతోష్ శ్రీవాస్తవ



పార్వతీపురం (ప్రశ్న న్యూస్)పదో తరగతి చదివే విద్యార్థులు తదుపరి విద్యలో ఆసక్తి గల కోర్సులపై ఇప్పటి నుంచే దృష్టి సారించాలని ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ పేర్కొన్నారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలంటే పదో తరగతి పునాది అని అన్నారు. కావున ప్రతి విద్యార్థి కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి. మంచి ఉత్తీర్ణతను సాధించాలని అన్నారు. పాచిపెంట మండలం పి.కోనవలసలోని ఏపీ గిరిజన సంక్షేమ వసతి పాఠశాలను పీఓ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అక్కడ పదవ తరగతి చదువుతున్న విద్యార్థులతో మాట్లాడి పలు ఆరోగ్య సూచనలు చేశారు. పదో తరగతి తరువాత ఆసక్తి ఉండే కోర్సులపై విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన విద్యార్థులకు ఉపయోగకరంగా ఉండే కోర్సుల పట్ల అవగాహన కల్పించారు. పాఠశాలతో పాటు పరిసరాలను ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉంచాలని, చెత్త వేయకుండా పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.?

వేసవిలో ఉష్ణోగ్రతలు పెరుగుతున్న నేపథ్యంలో ఎక్కువ మోతాదులో మంచి నీటిని తీసుకోవాలన్నారు. తద్వారా డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారని జాగ్రత్తలు చెప్పారు. అనంతరం భోజనశాలకు వెళ్లి అక్కడ విద్యార్థులకు అందిస్తున్న ఆహారం, మెనూను స్వయంగా పరిశీలించి, భోజనం రుచి చూసారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం, విద్యను అందించాలని వసతి గృహ అధికారులను పీఓ ఆదేశించారు. ఈ పర్యటనలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే



నాచారం (ప్రశ్న న్యూస్) ఏప్రిల్ 5 న నాచారం లో నిర్వహించే డా బాబు జన్జీవన్ రామ్ జయంతి వేడుకల వాల్ పోస్టర్ ను మాజీ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ఇంటివద్ద ఆవిష్కరించారు. డీఎస్ జేఏసీ నాయకులు కొరపక అంజి మాదిగ ఆద్వర్యంలో లో జరిగిన ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా మాజీ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డి, దళిత సంఘాల జేఏసీ నాయకులు నల్లా రాధకృష్ణ, రాగిరి మోహన్ రెడ్డి, కొరపక అంజి, మల్క జయ ప్రకాష్,కొమ్మగాళ్ళ వెంకటేశ్వర్లు,ఏళ్ల సంతోష్, బొడ్డు శివ, బైరాపక సురేష్, అశోక్ కుమార్, ఉదయ్ కిరణ్ రెడ్డి పాల్గొన్నారు.

# ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో రాణించాలి

**- ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వసుజాత**



మేడ్చల్( ప్రశ్న న్యూస్ )మేడ్చల్ పట్టణంలోని జెవిఆర్ ఫంక్షన్ లో నిర్వహించిన ఆర్యవైశ్య సంఘం నూతన మేడ్చల్ మండల, పట్టణ,యువజన మరియు మహిళ విభాగం ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత,జిల్లా అధ్యక్షుడు బెలిదే రమేష్ గుప్త,జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేష్ ఆర్య వైశ్య సంఘం మాజీ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చందా నాగ భూషణం గుప్తా, హాజరయ్యారు. వాసవి మాత చిత్ర పటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అమరులైన ఆర్యవైశ్యులకు నివాళులు అర్పించారు.మేడ్చల్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన వీరమల్లు శ్రావణ్ గుప్తా, మున్సిపాలిటీ అధ్యక్షుడిగా సఖిలం చంద్రమౌళి గుప్తా, మేడ్చల్ మండల యువజన అధ్యక్షుడిగా బొమ్మ వెంకట్ గుప్తా,మహిళ అధ్యక్షురాలిగా రాగం సంగీత గుప్తా లతో పాటు కార్యవర్గంలో ఉన్న సభ్యులతో చందా నాగభూషనం గుప్తా ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వ్యాపారాలకే పరిమితం కాకుండా సామాజిక ,రాజకీయాలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని అన్నారు .నిరుపేద వైశ్య కుటుంబాలకు చేయూత అందిస్తామని ఆమె తెలిపారు.మేడ్చల్ పట్టణంలో వాసవి మాత ఆలయం నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముద్రణ చేయించిన ఉగాది పంచాంగ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ, యువజన, మహిళ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఉగాది రోజు నుంచి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నిర్ణయం తెలంగాణ రాష్ట్రంలో రేషన్ కార్డు దారులకు ప్రజా ప్రభుత్వం తీపి కబురు అందించిందని మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఉగాది నుంచి రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని,ఈ పథకంలో సుమారు 84శాతం మంది ప్రజలు లబ్ధి పొందుతారని అలాగే సంవత్సరానికి 24మెట్రిక్ టన్నుల బియ్యం అవసరమని,గత ప్రభుత్వం అందజేసిన దొడ్డు బియ్యం ప్రజలు నచ్చక తినక అవి దళారి వ్యవస్థకి లబ్ధి చేర్చుకున్నారని సన్న బియ్యం పంపిణీ వల్ల ప్రజల ఆహర భద్రత మెరుగుపడుతుందని ,ప్రజల ఆరోగ్యం మెరుగుపరచడమే మన ప్రజా ప్రభుత్వ లక్ష్యమని,రాష్ట్ర ప్రజలకు స్వచ్ఛమైన,నాణ్యమైన ఆహారం కల్పించాలనే ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందని,ప్రతి పేదవాడి ఆరోగ్య భద్రతకు బాటలు వేస్తున్నామని,కావున రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ ఈ యొక్క సదవాకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ యొక్క నిర్ణయం తీసుకున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి. ప్రజా ప్రభుత్వానికి హృదయపూర్వక ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసిన మేడ్చల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు,మాజీ కౌన్సిలర్ కౌడే మహేష్ కురుమ.

# పోలీసుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ ఆశా వర్కర్ల ఆందోళన

**మేడ్చల్ లో భారీ ర్యాలీ,**

**ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం**



మేడ్చల్ (ప్రశ్న న్యూస్) పోలీసుల అక్రమ అరెస్టులను నిరసిస్తూ మేడ్చల్ లో ఆశా వర్కర్లు ఆందోళనలు చేపట్టారు. మేడ్చల్ బస్ స్టాండ్ నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల నాయకులు నరేష్ మాట్లాడుతూ చలో హైదరాబాద్ కార్యక్రమంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారని మహిళలలు అని చూడకుండా వారు పిడుగులు గుద్దడం శోచనీయమని అన్నారు. ఇండ్లల్లోకి వెళ్లి ముందస్తు అరెస్టు చేయడం దారుణం అని అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్లకు కనీస వేతన 18 వేల రూపాయలు ఇస్తామని ఉద్యోగ భద్రత కల్పిస్తామని ఇన్సూరెన్స్ స్కీములను ఏర్పాటు చేస్తామని హామీలను ఇచ్చారని , ఆ హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లు తమ సొంత పనుల కంటే ప్రజల పని దైవంగా చేస్తున్నటువంటి వారని అంతేకాకుండా కరోనా సమయంలో ప్రజలకు నిత్యం అందుబాటులో ఉన్నటువంటి వారు ఆశ వర్కర్లు అని గుర్తు చేశారు, అలాంటి వారికి కనీస వేతనాలు ఇవ్వకుండా ఉద్యోగ భద్రత కల్పించకుండా ప్రమోషన్లు ఇవ్వకుండా వాళ్ళ జీవితాలతో ఆటలాడటం అన్యాయమని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి ఎన్నికల సమయంలో ఇచ్చిన వాగ్దానాలను వెంటనే నెరవేర్చాలని లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ మండల నాయకులు వసంత, రాజకుమారి, రాజమణి, యాదమ్మా, సునంద, మమతా, పద్మ, రజిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు నియంత్రిస్తారా, ట్రాఫిక్ ని క్లియర్ చేస్తారా.?

**- "20ఎకరాల 31 గుంటల విస్తీర్ణంలో బోయిన్ పల్లి మార్కెట్ విస్తరించి ఉంది - ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్,కానీ పట్టు మని పదిమంది సెక్యూరిటీ గార్డులు**

**- సగటున 20 వేల మంది ప్రజలు మార్కెట్ కి రాకపోకలు సాగిస్తున్నారు.ఇంత రద్దీలో "10"గార్డుల విధులు వింతగా ఉంటాయి**





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డులో నెలకొన్న వింతలు అంతా ఇంతా కావు.బోయిన్‌పల్లి మార్కెట్ లో "174"దుకాణాలు ఉన్నాయి.అదిగాక గ్రేన్ మార్చెంట్ షాపులు కూడా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తున్నారు.ఆసియాలోనే అతిపెద్ద మార్కెట్ గా గుర్తింపు పొందడమే కాకుండా దేశ ప్రధాని మనీకి బాత్ లో బోయిన్ పల్లి మార్కెట్ ప్రస్తావించిన విషయం విదితమే.అలాగే దేశంలో ఉన్న సుమారు "17"రాష్ట్రాల నుంచి వివిధ రకాల కూరగాయలు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ మార్కెట్కి దిగుమతి అవుతున్నాయి.మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే సగటున రోజుకు ఇరవై ఐదు వేల మంది రాకపోకలు సాగిస్తున్నారంటేవ్యాపార లావాదేవీలు ఏమాత్రం జరుగుతున్నాయో అర్థం అవుతుంది.అలాగేమార్కెట్ కి సగటున రోజుకు ఇరవై ఐదు వేల టన్నుల కూరగాయలు దిగుమతి అవుతాయి.మార్కెటింగ్‌శాఖకు వార్షిక ఆదాయం సుమారు పది కోట్లకు పై చిలుకుఖజానాకు చేరుతాయి.ఇంత పెద్ద కూరగాయల మార్కెట్లో సెక్యూరిటీ సిబ్బంది సేవలు అతీతంగా ఉంటాయి.గార్డులుగా విధులు నిర్వహించేవారు వయోవృద్ధులు, వృత్తి పట్ల అవగాహన లేని వాళ్లు విధులు నిర్వహిస్తున్నారంటే ఏఎంసీల్లో పరిస్థితి ఎలా ఉందో మొన్న ఫిబ్రవరి నేలలో రాత్రి సమయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన ఉత్తర మండలి డిసిపి రష్మీ పెరుమాళ్ కి అర్థమైంది.వాస్తవానికి ఇంత పెద్ద కూరగాయల మార్కెట్లో అనుభవం ఉన్న "కంపెనీలకు టెండర్ ఇవ్వాలి! కానీ ఇక్కడే అసలు ట్రిక్స్ ప్లే చేస్తారు అధికారులు.బోయిన్ పల్లి మార్కెట్ యార్డులో గత కొంత కాలంగా నేరాలు చోటు చేసుకుంటున్న విషయం అందరికి తెలిసిందే.ఈ మధ్యనే తిరుమలగిరి ఇన్స్పెక్టర్ నాగరాజు స్పెషల్ ఫోకస్ ద్వారా కొన్ని విషయాలు వెలుగులోకి వచ్చాయి.అందుకనే మూడు రోజుల క్రితం డిసిపి స్థాయి అధికారితో మార్కెట్లో ఉన్న కమీషన్ ఏజెంట్లు, కమిటీ, అధికారులతో సమావేశం నిర్వహించారు.ముఖ్యంగాసిసి కెమెరాలు సగానికి పైగా పని చేయకపోవడం, వాటిపై నిర్లక్ష్యం, సెక్యూరిటీ సిబ్బంది అవగాహన రాహిత్యంతోనే నేరాలు చోటు చేసుకుంటున్నాయి అని సమావేశంలో రష్మీ పెరుమాళ్ పేర్కొన్నారు.మార్కెటింగ్ శాఖకు కోట్ల రూపాయల ఆదాయం వస్తున్న నేపథ్యంలో మార్కెట్ ప్రహరీ గోడలు సరి చూసుకోవడం, మార్కెట్నీ ఆనుకొని ఉన్న రెండు బస్తిలు.అంజయ్య నగర్, గంగయ్య బస్తీ వీటి రెండింటికీ సంబంధించిన గేట్లు తొలగించడం,రాకపోకలు పూర్తి స్థాయిలో నిషేధించిడం.అందరికి ప్రధాన గేటు ఒక్కటే అంటూ "175"మంది కమీషన్ దారులకు సర్క్యులర్ జారీ చేయాలి.అప్పుడే నేరాలు ఘోరాలు తగ్గుముఖం పడతాయి.అంతేగానీ తీసుకోవాల్సిన జాగ్రత్తలు తీసుకోకుండా తూతూ మంత్రంగా వ్యవహరిస్తే పరిస్థితులు భయంకరంగా ఉంటాయని చెప్పకనే చెబుతున్నారు పోలీస్ బాసులు.ఇప్పటికైనా మార్కెట్ చైర్మన్, ఉన్నత శ్రేణి గ్రేడ్ వన్ అధికారి కలిసి ఫోకస్ చేస్తే "పొలంలో పంటలు పచ్చగా ఉన్నట్లు మార్కెట్ కూడా పది కాలాలు పచ్చగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.అలాగే పోలీసుల సూచనలు పరిగణనలోకి తీసుకుని అమలు చేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయి.మరొ విషయం ఏమిటంటే రేపు రాబోయే రోజుల్లో కొత్త సెక్యూరిటీ సిబ్బంది కోసం టెండర్లు ప్రక్రియ మొదలు పెట్టేటప్పుడు అనుభవం ఉన్న వారికి కేటాయిస్తే బాగుంటుందని మార్కెట్ వర్గాలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# నిండు ప్రాణాలు తీసిన క్రికెట్ బెట్టింగ్ రైలు కింద పడి యువకుడి ఆత్మహత్య





మేడ్చల్ (ప్రశ్న న్యూస్) క్రికెట్ బెట్టింగ్ నిండు ప్రాణాలను బలి తీస్తుంది. క్రికెట్ బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టుకున్న వ్యక్తి రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మేడ్చల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గౌడవెల్లి లో జరిగింది. వివరాలు ఇలా ఉన్నాయి. గుండ్ల పోచంపల్లికి చెందిన సోమేష్ ( 29 ) క్రికెట్ ఆడ డంతో పాటు క్రికెట్ బెట్టింగ్ లకు అలవాటు పడ్డాడు. బెట్టింగ్ లలో రెండు లక్షల ను పోగొట్టుకోవడంతో మనస్థాపానికి చెంది గౌడవెల్లి పరిధిలో రైలు పట్టాల పై పడుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# సిసి కెమెరాల కేబుల్లను కట్ చేసిన

## మున్సిపల్ ఏఈ, సిబ్బంది పై కేసు నమోదు సిఐ వేణుగోపాల్

**-సుమారు రూ 60,000 నష్టం**



జగిత్యాల బ్యూరో(ప్రశ్న న్యూస్) జగిత్యాల పట్టణ పరిధిలో మున్సిపల్ అధికారులు 2023 లో టియుఎఫ్ఐడిసి నిధులతో ఏర్పాటు చేసిన సిసి కెమెరాలు పాత బస్ స్టాండ్, లడ్డు ఖాజా, బాలాజీ థియేటర్, తహసీల్ చౌరస్తా, న్యూ బస్ స్టాండ్, తీన్ ఖని, మంచినీళ్ల భావి చౌరస్థాల్లో సిసి కెమెరాల ఫైబర్ కేబుల్లను కట్ చేసి సుమారు రూ 60,000 నష్టం కలిగించినందుకు, ఈ విషయమై విచారణ జరుపగా మున్సిపల్ ఏఈ అనిల్ తో పాటు సిబ్బంది నక్క భూంరాజ్, జాకీల కేబుల్లను కత్తిరించామని ఈ ముగ్గురు తెలిపారని,ఈ క్రమంలో వీరిపై కేసు నమోదు చేసినట్టు సీఐ వేణుగోపాల్ తెలిపారు.

# అన్నపూర్ణ నగర్ లో పారిశుద్ధ్య డ్రైనేజీ సమస్యను పరిష్కరించండి: కమిషనర్



గుంటూరు (ప్రశ్న న్యూస్ )నగరపాలక సంస్థ పరధిలోని గోరంట్ల అన్నపూర్ణ నగర్ లో తీవ్రంగా ఉన్న పారిశుధ్య, డ్రైనేజి సమస్యలను యుద్ధ ప్రాతివదికన పరిష్కరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారులకు స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ అన్నపూర్ణ నగర్, నగరాలు, గోరంట్ల, ఎస్వీఎన్ కాలనీ తదితర ప్రాంతాల్లో పర్యటించి, అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి సంబందిత అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ నగర్లో స్థానికుల ఫిర్యాదు మేరకు పరిశీలించి, కమిషనర్ మాట్లాడుతూ సదరు ప్రాంతంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉండి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. తక్షణం మురుగునీటిని బెయిల్ అవుట్ చేయాలని ఏఈని ఆదేశించారు. అనంతరం పరిసరాలను పరిశీలించి నూతన డ్రైన్, రోడ్ నిర్మాణ పనులు మంజూరు అయినందున పనులను ప్రారంభించాలని ఆదేశించారు. డ్రైన్ నిర్మాణంకు ఫాల్ ఉన్న ప్రాంతంవైపు సర్వే చేయించాలని పట్టణ ప్రణాళికాధికారులను ఆదేశించారు. అలాగే చిల్లీస్ జంక్షన్ వైపు నుండి రైల్వే గేటు వైపు అవుట్ ఫాల్ డ్రైన్ నిర్మాణం చేయాల్సి ఉన్నందున అంచనాలు సిద్ధం చేయాలన్నారు. ఎస్వీఎన్ కాలనీలో పలు బహుళ అంతస్తు భవనాలు రోడ్ల మీదకు ర్యాంప్ లు నిర్మాణం చేయడం గమనించి, ట్రాఫిక్ కి అవరోధంగా ఉన్నందున వాటిని తొలగించాలని పట్టణ ప్రణాళిక అధికారులను, సదరు ప్రాంతంలో రోడ్ మీద ఉన్న చెట్టును నరికిస్తున్న ఇంటి యజమానిపై ఆగ్రహం వ్యక్తం చేసి, ప్రస్తుతం కాలంలో చెట్లు చాలా అవసరమని, చెట్లను నరికించడం చట్టరీత్యా నేరమన్నారు. పలు ప్రాంతాల్లో రోడ్ల వెంబడి డెబ్రిస్ ఉన్నాయని, వాటిని తొలగించాలని ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు.పర్యటనలో కార్పొరేటర్ డిఈఈ రమేష్ బాబు, ఎస్ఎస్ సోమశేఖర్, ఏసిపిలు రెహ్మాన్, మల్లిఖార్జున, టిపిఎస్ సత్యనారాయణ, ఏఈ చైతన్య, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతం చేయాలి

- ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ
- రెస్టారెంట్, హెూటల్స్ నాణ్యమైన ఆహారాన్ని అందించేలా చర్యలు
- ఫుడ్ సేఫ్టీ నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు
- ఆరోగ్య శాఖ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా
- ప్రజల ఫిర్యాదులపై స్పందించి చర్యలు తీసుకోవాలి
- నాణ్యత పాటించని హెూటల్స్, టిఫిన్ సెంటర్లు, కర్రీ పాయింట్లను సీజ్ చేయండి
- హైదరాబాద్ వంటకాల బ్రాండ్ ఇమేజ్ ని పెంచేలా చర్యలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో ఫుడ్ సేఫ్టీ విభాగం బలోపేతం పై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ఈ సమీక్ష లో రాష్ట్రంలో ఫుడ్ సేఫ్టీ (ఆహార భద్రత) పై చర్చించారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ తయారీ దారులు, రెస్టారెంట్, హెూటల్ నిర్వాహకులు నాణ్యమైన ఆహారాన్ని అందించేలా ఫుడ్ సేఫ్టీ విభాగాన్ని బలోపేతం చేయాలని ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా ఫుడ్ సేఫ్టీ అధికారులను ఆదేశించారని తెలిపారు.సేఫ్టీ లో భాగంగా ఫుడ్ తయారీదారులందరూ ఎఫ్ ఎస్ ఎస్ ఏ ఐ లైసెన్స్ కలిగి ఉండేలా అధికారులు అవగాహన కల్పించాలన్నారు. ఫుడ్ సేఫ్టీ విభాగం లో అదనపు సిబ్బందినీ పూర్తిస్థాయిలో త్వరలోనే నియమిస్తామని తెలిపారు. జిహెచ్ఎంసి, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలో సీనియర్ అధికారులను ఫుడ్ సేఫ్టీ నియంత్రణ పై పర్యవేక్షకులుగా నియమిస్తామని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ఫుడ్ సేఫ్టీ లో భాగంగా సేకరించిన ఆహార శాంపిల్స్ ను పరీక్షించడానికి అదనంగా ఫుడ్ టెస్టింగ్ మినీ ల్యాబ్ లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఫుడ్ నాణ్యత ను పాటించని ఆహార తయారీ దారులు పట్ల కఠినంగా వ్యవహరించాలని ఫుడ్ సేఫ్టీ అధికారులను రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ క్రిస్టినా ఆదేశించారు. ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు ఉన్న హైదరాబాద్ వంటకాలు బ్రాండ్ ఇమేజ్ ని పెంపొందించేలా ఫుడ్ సేఫ్టీ అధికారులు కృషి చేయాలని అదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆర్. వి. కర్ణన్, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, ఐపిఎం డైరెక్టర్ శివలీల, జిహెచ్ఎంసి అదనపు కమిషనర్ పంకజా, ఫుడ్ సేఫ్టీ అధికారులు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ రేషన్ బియ్యం పట్టుకున్న జిల్లా అధికారులు

**రేషన్ బియ్యం అక్రంగా తరలిస్తే కఠిన చర్యలు**



నెల్లికుదురు (ప్రశ్న న్యూస్) మంగళవారం నెల్లికుదురు మండలం ఆలేరు గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వరి రైస్ మిల్ లో పిడిఎస్ రేషన్ బియ్యం సుమారు 430, క్వింటాళ్లు అక్రమంగా తరలిస్తుండగా జిల్లా సివిల్ సప్లై అధికారులు ప్రేమ్ కుమార్, సంబంధిత సిబ్బంది కలిసి పట్టుకున్నారు, లబ్ధిదారుల నుండి అక్రమంగా కొనుగోలు చేసి వాటిని క్లీనింగ్ పాలిష్ చేసి వరంగల్ లోని సాయి లక్ష్మి రైస్ మిల్లు ద్వారా అమ్మకాలు జరుపుతున్నట్లు ప్రాథమిక విచారణలో తేలిందన్నారు, జిల్లాలో ఇలాంటి సంఘటనలు జరిగితే కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, క్షేత్రస్థాయిలో నిఘా పెంచి ప్రతి మిల్లులను తనిఖీ చేయడం జరుగుతుందని ఎలాంటి అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామని అన్నారు, రాజరాజేశ్వరి రైస్ మిల్లు మేనేజర్ గోవర్ధన్ రెడ్డి పై శాఖా పరమైన చర్యలు తీసుకుని కేసు నమోదు చేయడం జరుగుతుందని అన్నారు, ఈ తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ సత్యనారాయణ, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

### శ్రీదేవి భూదేవి సమేత వైకుంఠ వెంకటేశ్వర స్వామి కి

# పంచామృత అభిషేకాలు



గాజువాక (ప్రశ్న న్యూస్ )జీవీఎంసీ 65 వ వార్డు పరిధి వాంబే కాలనీ గరుడాద్రి కొండపై కొలువుదీరిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఏకాదశి, శ్రావణ నక్షత్రం(స్వామివారి జన్మ నక్షత్రం)పురస్కరించుకొని ఉదయం 5 గంటల నుండి మహాభిషేకం పంచామృత అభిషేకలు నిర్వహించి ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ ధర్మకర్త మంత్రి మంజుల ఆధ్వర్యంలో ఆలయ కమిటీ చైర్మన్ దొడ్డి రమణ నేతృత్వంలో స్వామివారి జన్మ నక్షత్రం(శ్రవణ) నాడు స్వామివారికీ ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పెంటకోట నాగేశ్వరరావు, మిట్టని అప్పల రెడ్డి పాల్గొని వారు మాట్లాడుతూ ఉత్తరాంధ్రలో ఉత్తర ద్వారంలో వెలసిన రెండవ ఆలయముగా గరుడాద్రి కొండపై వెలిసిన వైకుంఠ వెంకటేశ్వర స్వామి ఆలయం స్వామి వారికి పంచామృత అభిషేకాలతో పాటు వివిధ రకాల పళ్ళ రసాలు కుంకుమ పూజలు ఆలయ ప్రధాన అర్చకులు ఆరవల్లి రంగనాచార్యులు , తాత ఆచార్యులుచే మహాభిషేకం నిర్వహించడం జరిగినది. వచ్చే శనివారం కాలభైరవ స్వామికి అభిషేకాలు, ఆదివారం ఉగాది పురస్కరించుకుని ప్రత్యేక పూజలు స్వామివారి ప్రత్యేక అభిషేకలు దర్శనాలు జరుగుతాయని నిర్వాహకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెంటకోట రాజు,గౌరుసు రామలక్ష్మి, కొవిరి జానకి,నాగమణి, చాముండేశ్వరి, శరగడం సావిత్రమ్మ ,చిట్టెమ్మ, ఆర్.లత, జి. రత్నకుమారి, పద్మావతి,రామ, పైడితల్లి బుజ్జి , లక్ష్మి ,కళ గౌరి, రూపదేవి , ఈశ్వరమ్మ, కాంతంమ్మ, పుష్పలత,బొబ్బిలి స్వాతి, కె. భవాని,దుర్గ, పద్మ తదితరులు పాల్గొన్నారు. ఆలయ అభివృద్ధి కోసం విరాళాలు ఇచ్చే దాతలు ఆలయ కమిటీ వారిని సంప్రదించాల్సిందిగా కోరడమైనది.

### ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధికి

# రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయండి

**ఎంపీ పుట్టా మహేష్**
**లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు**
**నివేదిక సమర్పించిన**
**ఎంపీ మహేష్ కుమార్**



దిల్లీ( ప్రశ్న న్యూస్)ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధికి కీలకమైన రైల్వే ప్రాజెక్టులు మంజూరు చేయాలని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పార్లమెంటు సమావేశాల సందర్భంగా లోక్ సభ స్పీకర్ ఓం బిర్లాకు మంగళవారం అభివృద్ధి పనులకు సంబంధించిన నివేదిక సమర్పించారు. భద్రాచలం – కోవ్వూరు బ్రాడ్ గేజ్ లైన్ సత్తుపల్లి మార్గంగా నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని. గుడివాడ జంక్షన్ – నూజివీడు – మధిర కొత్త రైల్వే లైన్ నూజివీడు పట్టణం, విస్సన్నపేట మార్గంగా నిర్మాణం..నూజివీడు రైల్వే స్టేషన్ అభివృద్ధికి నిధుల విడుదల – ముఖ్యంగా ప్రయాణీకుల నిరీక్షణ గదులు, మండపాలు, మరుగుదొడ్లు, ఎత్తు లిఫ్టులు, కూర్చునే బెంచీలు మరియు 24 గంటల టికెటింగ్ కౌంటర్ ఏర్పాటు.. ఏలూరు పట్టణంలో ప్రస్తుతం ఉన్న గేట్లు కారణంగా ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నందున ఎన్.హెచ్-16 పై రైల్వే అండర్ బ్రిడ్జ్ నిర్మాణం..ప్రధాన రైల్వే స్టేషన్లలో కోవిడ్ సమయంలో ఉన్న రైళ్ల హాల్ట్‌లను పునరుద్ధరించడం, ముఖ్యంగా పల్లేవాడ హాల్ట్, నూజివీడు స్టేషన్‌లకు మరింత ఎక్కువ స్టాప్‌లను కేటాయించాలని ఎంపీ మహేష్ కుమార్ విజ్ఞప్తి చేశారు. అమృత్ భారత్ స్టేషన్ ప్రాజెక్ట్ కింద ఆంధ్రప్రదేశ్‌లో 73 రైల్వే స్టేషన్లు అభివృద్ధికి ఎంపిక చేసి, వీటి పనులు త్వరగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, అలాగే రైల్వే వ్యవస్థ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తోందని, ఏలూరు వ్యవసాయ కేంద్రంగా ఉన్నందున రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులకు ప్రయోజనం చేకూరుతుందని, వ్యవసాయ ఉత్పత్తులను తక్కువ ఖర్చుతో త్వరగా మార్కెట్‌కు తరలించి గిట్టుబాటు ధర పొందడానికి వీలుందని ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.నేషనల్ రైల్ ప్లాన్' కింద 2030 నాటికి భారత రైల్వేలను 'భవిష్యత్ సిద్ధంగా' ఉంచే లక్ష్యంతో చేపట్టిన సంస్కరణలు దేశానికి మెరుగైన కనెక్టివిటీని అందించడంతో పాటు ఆర్థిక వృద్ధి, పారిశ్రామిక అభివృద్ధికి దోహదపడతాయని అన్నారు.దక్షిణ కోస్తా రైల్వే జోన్ ఏర్పాటు అత్యంత కీలకమైన పరిణామం అని, రాష్ట్రంలోని పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు మరింత ఉపకరిస్తుందని, ముఖ్యంగా వాల్తేరు డివిజన్‌ను కొత్త జోన్‌లో భాగంగా కొనసాగించాలని తీసుకున్న నిర్ణయం రవాణా వ్యవస్థను మరింత సమర్థవంతంగా మార్చడంలో సహాయపడుతుందని, గత పది సంవత్సరాలుగా ప్రజలు ఎంతగానో ఎదురుచూసిన ఈ డిమాండ్ నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ ప్రజల చిరకాల స్వప్నం సహకారం చేసినందుకు ఎంపీ మహేష్ కుమార్ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.మరొక ముఖ్యమైన ప్రాజెక్ట్ అమరావతి రైల్వే లైన్ మంజూరు చేయడం వల్ల రాష్ట్ర రాజధాని అమరావతిని దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాలు, సముద్ర తీర ప్రాంతాలతో అనుసంధానిస్తుందని, పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడంతో పాటు, పెట్టుబడులను ఆకర్షించేందుకు దోహదపడుతుందని ఎంపీ మహేష్ కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు.భారతదేశ ఆర్థిక వ్యవస్థకు రైల్వే వ్యవస్థ వెన్నెముకవంటిదని, దేశ వ్యాప్తంగా సరుకులు ప్రయాణికులను సమర్థవంతంగా తరలించే కీలక వ్యవస్థగా ఉన్న రైల్వే ప్రాముఖ్యతను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు విస్తృత చర్యలు చేపట్టడాన్ని తాను స్వాగతిస్తున్నట్లు ఎంపీ మహేష్ కుమార్ తెలిపారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి కేంద్ర బడ్జెట్‌లో భారతీయ రైల్వేలకు రూ. 2,55,445 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని, రైల్వే వ్యవస్థను మరింత బలోపేతం చేయాలనే కేంద్ర ప్రభుత్వం నిబద్ధతకు అద్దం పడుతుందని ఎంపీ మహేష్ కుమార్ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## టాప్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మైలవరం (ప్రశ్న న్యూస్) రంజాన్ మాసం సందర్భంగా విజయవాడ టాప్ స్టార్ హాస్పిటల్ కానూరు వారి ఆధ్వర్యంలో మైలవరం నియోజకవర్గం లోని పొందుగల గ్రామంలో మరియు గొల్లపూడి రూరల్ గుంటుపల్లి లోని ఖలీల్ భాయ్ ఫ్యామిలీ రెస్టారెంట్ వద్ద ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించారు ఈ వైద్య శిబిరాలకు విశేష స్పందన లభించింది నిపుణుల పర్యవేక్షణలో షుగర్, మధుమేహము, రక్తపోటు, గుండెకు సంబంధించిన ఈసీజీ 2డి ఎకో, పరీక్షలు ఉచితంగా నిర్వహించి వారికి తగు సూచనలు చేశారు ఈ సందర్భంగా టాప్ స్టార్ హాస్పిటల్స్ ఎండి తాతినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులలో ఆర్థికంగా సతమతమవుతున్న పేద ప్రజలకు ఈ ఉచిత ఆరోగ్యశిబిరాల ద్వారా మధుమేహము, రక్తపోటు గుండె వ్యాధుల పట్ల , ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తున్నామని ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చేయవద్దని ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకొని ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలని, తీసుకునే ఆహారంలో పోషకాలతో కూడిన మంచి ఆహారం తీసుకోవాలని దురాలవాట్లకు దూరంగా ఉండాలని ఆయన సూచించారు మా టాప్ స్టార్ హాస్పిటల్ ఆధ్వర్యంలో భవిష్యత్తులో గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో మరిన్ని ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి ఆరోగ్యం పట్ల ప్రజలలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సునీత, జనరల్ మెడిసిన్, మహేశ్వరి, హరికృష్ణ, నర్సింగ్ సిబ్బంది, రత్నకుమారి మనోహర్ దాస్ ఖలీల్ భాయ్ రెస్టారెంట్ జనరల్ మేనేజర్ పూర్ణచంద్రరావు పొందుగల గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# చేనేతలకు 365 రోజుల పనే లక్ష్యం

- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత
- చేనేతలకు ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నాం
- త్వరలో మరిన్ని చేనేత ఎగ్జిబిషన్లు
- ఎగ్జిబిషన్ల ఏర్పాటుతో చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయన్న మంత్రి
- మంత్రి సవితకు నేతన్నల ధన్యవాదాలు
- ఎగ్జిబిషన్ల నిర్వహణతో రోజూ మాకు పని దొరుకుతోందని వెల్లడి

విజయవాడ (ప్రశ్న న్యూస్)నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించడంతో పాటు చేనేత వస్త్రాలకు మార్కెటింగ్ సదుపాయం కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని, ఇందుకోసం మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి .సవిత స్పష్టం చేశారు. నగరంలోని ఓ కల్యాణమండపంలో చేనేత వస్త్ర ప్రదర్శన, అమ్మకాల స్టాళ్లను మంగళవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. చేనేత వస్త్రాల అమ్మకాల కోసం రాష్ట్రంలోని అన్ని ప్రధాన నగరాల్లోనూ ఎగ్జిబిషన్లు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో భాగంగా రాబోయే ఉగాది సంబరాల నేపథ్యంలో విజయవాడలో చేనేత ఎగ్జిబిషన్ ను ప్రారంభించినట్లు తెలిపారు. ఈ ఎగ్జిబిషన్ లో రాష్ట్రానికి చెందిన పొందూరు, ఉప్పాడ, అంగర, పులగర్త, బందరు, మంగళగిరిచీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ చీరాల చీరలు మరియు డ్రెస్ మెటీరియల్స్ వెంకటగిరి,ధర్మవరం మదనపల్లి ఏమిగనూరు, గద్వాల్, కంచిపురం, పోచంపల్లి శారీల స్టాళ్లతో పాటు తెలంగాణ, తమిళనాడు, పశ్చిమబెంగాల్, జమ్మూ కశ్మీర్, బీహార్, జార?ండ్, ఉత్తరప్రదేశ్ కు చెందిన నేతన్నలు 89 స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. ఎగ్జిబిషన్ లో పాల్గొన్న నేతన్నలందరికీ ఉచిత వసతి, భోజన సదుపాయం కల్పిస్తున్నామన్నారు.



### నేతన్నలకు ఇచ్చిన హామీల అమలు

నేతన్నలకు 365 రోజుల పాటు పని కల్పించాలన్న లక్ష్యంతో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి చేనేతలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని మంత్రి సవిత వెల్లడించారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చిన విధంగా మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. నూలుపై 15 శాతం సబ్సిడీ అందజేస్తున్నామన్నారు. ఆధునిక పని ముట్లను 90 శాతం సబ్సిడీ చేనేతలకు సరఫరా చేస్తున్నామన్నారు. ముడి సరకులు కూడా సబ్సిడీపై అందజేస్తున్నామన్నారు. త్రిఫ్ట్ పథకంలో ప్రభుత్వం వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచామన్నారు. గత ఏడాది 10 క్లస్టర్లు ఏర్పాటు చేశామన్నారు. జగన్ ప్రభుత్వం తొమ్మిది పర్యాయాలు విద్యుత్ ఛార్జీలు పెంచి, చేనేతలపై అధిక భారం మోపిందని మండిపడ్డారు.

### త్వరలో మరిన్ని ఎగ్జిబిషనన్లు

చేనేత వస్త్రాలకు మరింత మార్కెట్ సదుపాయం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామని, ఇందులో భాగంగా రానున్న రోజుల్లో మరిన్ని ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయనున్నామని మంత్రి సవిత తెలిపారు. రాబోయే తెలుగు సంవత్సర పండగను దృష్ట్యా ప్రజలందరూ సంప్రదాయానికి ప్రాధాన్యమిస్తూ చేనేత వస్త్రాలు ధరించాలని మంత్రి సవిత పిలుపునిచ్చారు.

### రోజూ మాకు పని దొరుకుతోంది : నేతన్నల హర్షం

అనంతరం చేనేత వస్త్రాలు, హ్యాండీ క్రాఫ్ట్ స్టాళ్లను సందర్శించారు. ఏ రాష్ట్రం నుంచి వచ్చారు ఏయే వస్త్రాలు అమ్మకాలకు పెట్టారు అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు చేనేత కార్మికులు మంత్రి సవితతో మాట్లాడుతూ, తరుచూ ఎగ్జిబిషన్లు నిర్వహించడంపై ధన్యవాదాలు తెలిపారు. ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేయడం వల్ల చేనేత వస్త్రాల అమ్మకాలు పెరిగాయని, రోజూ పని దొరుకుతోందని, దీంతో తమకు ఆదాయం పెరిగిందని స్టాళ్ల నిర్వాహకులు ఆనందం వెలిబుచ్చారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి తమకు మంచి రోజులు ప్రారంభమయ్యాయని నేతన్నలు ఆనందం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు వీరంకి వెంకట గురుమూర్తి, అబద్ధయ్య, పలువురు డైరెక్టర్లు, రాష్ట్ర చేనేత, జౌళి శాఖ కమిషనర్ రేఖారాణి, జాయింట్ డైరెక్టర్ కన్నబాబు, ఆప్కో జీఎం రాజారావు, తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

# చేసిన చంద్రగిరి ఎమ్మెల్యే

తిరుపతి (ప్రశ్న న్యూస్ )రూరల్ మండలం పరిధిలోని తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని



తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తిరుపతి రూరల్, పాకాల, చంద్రగిరి, రామచంద్రాపురం, యర్రావారిపాలెం మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహయ నిధి ద్వారా సుమారు 17 లక్షల 37వేల 521 రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. అనారోగ్య ,ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకొన్న స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళారు . తక్షణమే స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలుజారీ చేశారు. తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే పులివర్తి నాని అందించారు. కష్టకాలంలో మా కుటుంబాన్ని అదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు , ఎమ్మెల్యే పులివర్తి నాని కి ప్రత్యేక ధన్యవాదాలను భాధిత కుటుంబ సభ్యులు తెలియజేశారు . ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.


## అగ్ని ప్రమాద ప్రాంతాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**



జగ్గయ్యపేట (ప్రశ్న న్యూస్ )పట్టణం, తొర్రగుంటపాలెం లో గల సాయి తిరుమల మిర్చి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాదానికి గురై దాని నుండి పొగలు చుట్టుప్రక్కల గ్రామాలు షేర్ మహమ్మద్ పేట, జగ్గయ్యపేట శాంతినగర్ ,తొర్రగుంటపాలెం నకు వ్యాపించాయి. ఈ పొగలు ద్వారా తీవ్రంగా ఇబ్బంది పడుతున్న ప్రజలు యాజమాన్యం ఈ విషయాన్ని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ కు అర్ధరాత్రి 2:30 గంటల సమయంలో ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వగా తక్షణమే ఎమ్మెల్యే ఘటనా స్థలానికి చేరుకొని జగ్గయ్యపేట, నందిగామ ఫైర్ సిబ్బందికి,పోలీస్ వారికి, ఎమ్మార్వో అధికారులకు సమాచారం అందించారు. వారితో కలిసి ప్రమాద దృశ్యాలను పరిశీలించి, ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకొని, సంబంధిత అధికారులతో మాట్లాడారు.

## డిఎం & హెచ్ఓ విస్తృత తనిఖీలు



భామిని,సీతంపేట( ప్రశ్న న్యూస్) ప్రజారోగ్యం దృష్ట్యా ఆరోగ్య కార్యక్రమాలను పక్కాగా అమలు చేసి పురోగతి సాధించాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు సూచించారు. మండలంలో భామిని,బత్తిలి,బాలేరు కుసిమి ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలను మంగళవారం ఆయన తనిఖీలు చేపట్టారు.సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించి ఎఫ్ఆర్ఎస్ హాజరు నమోదు పై ఆరా తీసారు.ఓపి రికార్డులో ఆరోగ్య తనిఖీలు,చికిత్సా వివరాలు పరిశీలించి రోగుల ఆరోగ్య సమస్యలు స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు.వార్డులో రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలు తెలుసుకున్నారు.ల్యాబ్ రికార్డులు తనిఖీ చేసారు.జ్వరాలు ఎక్కడైనా నమోదు అవుతున్నాయా ఆరా తీసి మలేరియా,డెంగ్యూ పరీక్షలు సకాలంలో చేపట్టాలని ఆదేశించారు.మందుల నిల్వలు, ఓఆర్ఎస్ ప్యాకెట్ల లభ్యత పరిశీలించి అన్ని గ్రామీణ ఆరోగ్య కేంద్రాల్లో ఓఆర్ఎస్ అందుబాటులో ఉండాలని డీహైడ్రేషన్,వడదెబ్బపై విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు.లేబర్ రూమ్ తనిఖీ చేసి సాధారణ ప్రసవాలు జరుగుతున్న తీరుపై ఆరా తీశారు.ఇహెచ్ఆర్ నమోదు పరిశీలించారు.విద్యుత్ అంతరాయం లేకుండా పిహెచ్సీ లో బ్యాటరీ పనితీరు ఎప్పటికప్పుడు చూసుకోవాలన్నారు.పిహెచ్సీ ఆవరణలో న్యూట్రీగార్డెన్ పరిశీలించారు.డాక్టర్ భాస్కరరావు మాట్లాడుతూ రక్తహీనత నివారణపై సమిష్టిగా కృషి చేయాలని ఎనీమియా ఏక్షన్ కమిటీలు నిర్వహిస్తూ పురోగతి సాదించేలా కార్యాచరణ చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణీల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.వేసవి కాలంలో ప్రబలే రుగ్మతలు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేయాలని,ఓఆర్ఎస్,జింక్ కార్నర్స్ ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డా జి.శివకుమార్,డా సోయల్,డా రవీంద్ర,డా.దామోదర్,డా.సంతోషిలక్ష్మి,డా.చాందిని,డా.శివ శంకర్ డిఎస్ఓ శంకర్, సిసి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణనాన్ని వైభవోపేతంగా నిర్వహించాలి

- వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి : రాజేశ్వరరావు
-మహాశివరాత్రి తరహాలో అధికారులు సమన్వయంతో కృషి చేయాలి
- రాజన్నాలయ ఈఓ : వినోద్ రెడ్డి





**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామి దేవస్థానంలో ఈనెల 30 నుండి వచ్చేనెల జూన్ 06 వ తేదీ వరకు 8 రోజుల పాటు ఉగాది,శ్రీరామ నవరాత్రోత్సవాలను వైభవంగా నిర్వహించేందుకు మంగళవారం ఆలయ చైర్మన్ గెస్ట్ హౌస్ లో వేములవాడ రెవెన్యూ డివిజనల్ అధికారి రాజేశ్వరరావు అధ్వర్యంలో ఆలయ ఉద్యోగులు, సంబంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అ4ఆర్డీఓ రాజేశ్వరరావు మాట్లాడుతూ శ్రీరామ నవమి వేడుకలకు రాజన్న క్షేత్రానికి రాష్ట్ర నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంటుందని,భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.అనంతరం ఆలయ ఈఓ వినోద్ రెడ్డి మాట్లాడుతూ శ్రీరామ నవమి కి వచ్చే భక్తులకు మంచినీటి సరఫరా,క్యూ లైన్ల ఏర్పాటు, పారిశుధ్యపు పనులు, తాత్కాలిక మరుగుదొడ్లు, కళ్యాణ వేదిక లాంటి ఏర్పాట్లను ఘనంగా నిర్వహిస్తామని,వేసవికాలం దృష్ట్యా భక్తులకు ఎటువంటి ఆరోగ్యపరమైన సమస్యలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులను కోరారు. భక్తులకు మజ్జిగ ప్యాకెట్లు, అరటి పండ్లు,అన్నదానం ఏర్పాట్లు చేస్తున్నట్లుగా ఆలయ కార్యనిర్వహణాధికారి తెలిపారు.మహాశివరాత్రి-2025 తరహాలో అన్ని శాఖలు సమన్వయంతో కలసి అత్యంత వైభవోపేతంగా "శ్రీరామ నవమి"వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.

# న్యాయవాదుల రక్షణ చట్టాన్ని అమలు చేయాలి

- న్యాయవాది హత్య హేయమైన చర్య
- నిందితున్ని కఠినంగా శిక్షించాలి
- హత్యకు నిరసనగా విధుల బహిష్కరణ
- బార్ అసోసియేషన్ అధ్యక్షులు : గుడిసె సదానందం



**వేములవాడ,(ప్రశ్న న్యూస్)** రంగారెడ్డి జిల్లా కోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేస్తున్న ఎర్రబాపు ఇస్రాయల్ ను హైదరాబాద్ నగరంలోని చంపాపేట్ ప్రాంతంలో సోమవారం పట్టపగలు నడిరోడ్డుపై దస్తగిరి అనే వ్యక్తి కత్తులతో అతి దారుణంగా పొడిచి చంపడాన్ని నిరసిస్తూ మంగళవారం వేములవాడ కోర్టు విధులను బహిష్కరించినట్లు వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం తెలిపారు. మంగళవారం హత్యకు నిరసనగా కోర్టు ప్రధాన ద్వారం ముందు న్యాయవాదులతో కలిసి నిరసన తెలిపిన అనంతరం సదానందం మాట్లాడుతూ దేశంలో న్యాయవాదులకు రక్షణ కరువైందని,న్యాయస్థానాలలో కక్షిదారుల కొరకు నిరంతరం పోరాటం చేస్తున్న న్యాయవాదులను చంపడం హేయమైన చర్య అని, న్యాయవాదిని అతి దారుణంగా పొట్టన పెట్టుకున్న దస్తగిరి పై కఠిన చర్యలు తీసుకోవాలని, న్యాయవాదులకు రక్షణ చట్టాన్ని వెంటనే అమల్లోకి తీసుకువచ్చి, న్యాయవాదులకు రక్షణ కల్పించాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల గౌడ్,రేగుల దేవేందర్, విద్యాసాగర్ రావు, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, పురుషోత్తం, గోపికృష్ణ ,ప్రతాప సంతోష్, గడ్డం సత్యనారాయణరెడ్డి, గోగికారి శ్రీనివాస్, గొంటి శంకర్, కటకం జనార్ధన్, రేగుల రాజకుమార్, గుజ్జె మనోహర్, పంపరి శంకరయ్య, అనిల్, వడ్లకొండ శ్రీకాంత్, కనికరపు శ్రీనివాస్, హరీష్, నాగేంద్రబాబు, మహిళా న్యాయవాదులు అన్నపూర్ణ ,తదితర న్యాయవాదులు పాల్గొన్నారు.

## వేములవాడ ప్రాంతీయ ఆసుపత్రిలో

# స్వచ్ఛ భారత్




వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రిలో మంగళవారం కాయకల్ప కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛ భారత్ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజలకు అవగాహన కలిగే విధంగా నినాదాలు చేస్తూ పుర వీధుల్లో ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది,శానిటేషన్ ఉద్యోగులు,తదితర సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం లో ఆసుపత్రి పర్యవేక్షకులు డా. పెంచలయ్య, ఆర్ ఎం ఓ డా. రవీందర్, నర్సింగ్ పర్యవేక్షకులు అంజమ్మ,సుందరి,సంజీతా తదితరులు పాల్గొన్నారు.

# వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలి

- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా
- పీ హెచ్ సీ, పశువైద్య కేంద్రం,జడ్పీ హై స్కూల్, అంగన్వాడి కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీలు





**వేములవాడ, (ప్రశ్న న్యూస్)** విద్యార్థులు వార్షిక పరీక్షలకు సిద్ధం కావాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పిలుపునిచ్చారు. వేములవాడ రూరల్ మండలం, హన్మాజిపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు.సిబ్బంది,ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్ల వివరాలు ఆరా తీశారు. అటెండెన్స్ రిజిస్టర్,ఆరోగ్య కేంద్రంలోని అన్ని విభాగాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. అనంతరం ప్రాథమిక పశువైద్య కేంద్రాన్ని తనిఖీ చేసి,అందుబాటులో ఉన్న వ్యాక్సిన్ల వివరాల ఆరా, కృత్రిమ గర్భధారణ నెలకు ఎన్ని అవుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఏమైనా ఇబ్బందులు ఉంటే జిల్లా యంత్రాంగానికి తెలియజేయాలని సూచించారు.

- మధ్యాహ్న భోజనం తయారీ విధానం పరిశీలన

హన్మాజిపేటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనం తయారీ విధానం,స్టోర్ రూం,తరగతి గదులను పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడుతూ వార్షిక పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులకు సూచించారు. వచ్చే సంవత్సరం అడ్మిషన్లు పెంచాలని ఆదేశించారు. అక్కడి నుంచి నేరుగా లింగంపల్లి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎంత మంది పిల్లలు వస్తున్నారు? కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణులు, బాలింతలు ఉన్నారో ఆరా తీశారు. పిల్లల బరువు, ఎత్తు వివరాలకు సంబంధించిన రిజిస్టర్ ను పరిశీలించిన కలెక్టర్ నాణ్యమైన పోష్టికాహారం అందజేయాలని సూచించారు. తనిఖీలో వైద్యులు, సిబ్బంది, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 29న తైబజార్ వేలం



మంథని( ప్రశ్న న్యూస్) తైబజార్, స్లాటర్ హౌస్ 2025- 26 సంవత్సరానికి ఈనెల 29న బహిరంగ వేలం ఉంటుందని మున్సిపల్ కమిషనర్ మనోహర్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వేలంలో పాల్గొను బారు తైబజార్ రూ. 50, 000 స్లాట్ హౌజ్ కు రూ. 10, 000 విలువ గల ఏదైనా బ్యాంకు నుండి కమిషనర్ పురపాలక సంఘం మంథని పేరు మీద డిడి తీసి ఈనెల 28 న సాయంత్రం నాలుగు గంటలు పురపాలక సంఘం కార్యాలయంలో సమర్పించి, వేలంలో పాల్గొనవలెనని ఆయన తెలిపారు. ఇతర నియమ నిబంధనలు విచారణ నిమిత్తం కార్యాలయంలో సంప్రదించగలరని ఆయన తెలిపారు.

## జడ్జి మూల స్వాతి గౌడ్ కు వినతి పత్రం అందజేసి. మంథనిలో విధుల బహిష్కరించిన న్యాయవాదులు.



మంథని (ప్రశ్న న్యూస్) హైదరాబాదులో న్యాయవాది ఇజ్రాయిల్ ను దారుణంగా హత్య చేసిన సంఘటనపై నిరసన తెలుపుతూ మంథనిలో న్యాయవాదులు మంగళవారం విధులను బహిష్కరించారు. రాష్ట్ర బార్ కౌన్సిల్ పిలుపు మేరకు మంథనిలో న్యాయవాదులు అందరూ కలిసి ఇజ్రాయిల్ మృతికి సంతాపం తెలుపుతూ విధులను బహిష్కరించామని తెలిపారు. న్యాయవాదులపై దాడులు జరగడంతో పాటు హత్యలకు పాల్పడుతున్నారని న్యాయవాదుల రక్షణ కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలని న్యాయవాదులు డిమాండ్ చేస్తూ మంథని న్యాయమూర్తికి బార్ అసోసియేషన్ నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు హరిబాబు, ఉపాధ్యక్షుడు రఘోత్తం రెడ్డి, ప్రధాన కార్యదర్శి సహేందర్ రెడ్డి, కోశాధికారి ఆంజనేయులు, న్యాయవాదులు శశికాంత్ కాచే, రమేష్ బాబు, భాస్కర్ రెడ్డి, చంద్రశేఖర్, శశిభూషణ్ కాచే, జంజర్ల శేఖర్, ఆర్ల నాగరాజు, సుభాష్, శ్రీనివాస్, వెంకటరామ్ రెడ్డి రాచర్ల రాజేందర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా భాజపా ప్రభుత్వం

- భాజపా జిల్లా కౌన్సిల్ సభ్యులు బీ జక్కుల తిరుపతి



వేములవాడ,(ప్రశ్న న్యూస్) వేములవాడ రూరల్ మండలం,ఫాజుల్ నగర్ గ్రామంలో రూ.15 లక్షల నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులను మంగళవారం మాజీ వైస్ ఎంపీపీ జక్కుల కవిత-తిరుపతి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రత్యేక చొరవతో ఎన్.ఆర్.ఈ.జి.ఎస్. ద్వారా 15 లక్షల రూపాయల నిధులు మంజూరు చేయడం జరిగిందని,భాజపా కేంద్ర ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తోందని,గ్రామాలను శరవేగంగా అభివృద్ధి చేయాలని పార్లమెంట్ సభ్యులు,కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ధృడ సంకల్పంతో ఉన్నారని, బండి సంజయ్ గతంలో గ్రామానికి వచ్చినప్పుడు ఇచ్చిన హామీ మేరకు గ్రామాలలో సిసి రహదారులు మంజూరు చేయించారని,వేములవాడ రూరల్ మండలంలో రూ.1.04 కోట్లు మంజూరు చేసి, గ్రామాలను అభివృద్ధి చేసే లక్ష్యంతో ఉన్నారని,నిధుల మంజూరుకి కృషి చేసిన వేములవాడ నియోజకవర్గం ఇంఛార్జి చెన్నమనేని వికాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి, సీనియర్ నాయకులు ప్రతాప రామకృష్ణ లకు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రెటరీ రాఘవ,బిజెపి నాయకులు కొండవేని బుచ్చయ్య,బోగోజు అరుణ్,చిందం కుమార్,బూత్ అధ్యక్షులు కుమారస్వామి, మాజీ వార్డు సభ్యులు బైరాగొని నరేష్, రాకేష్,ఎదుమ్యకల మధుకర్, ఎగుర్ల రాజు,బొక్కెన వెంకటేశం,శ్రీనివాస్,సాయిలు, కొమురయ్య,తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసులో నిందితునికి 3 ఏళ్ల జైలు శిక్ష...! రూ.6వేలు జరిమానా..!!

- పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ : వీరప్రసాద్




వేములవాడ, (ప్రశ్న న్యూస్) దొంగతనం కేసులో నింధితునికి మూడు సంవత్సరాల జైలు శిక్ష,రూ.6 వేలు జరిమానా విధిస్తూ వేములవాడ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి జ్యోతిర్మయి తీర్పు వెల్లడించినట్లు వేములవాడ పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.సీఐ వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి : జగిత్యాల జిల్లా,కొడిమ్యాల మండలం, పుడూర్ గ్రామానికి చెందిన ఎమ్ఎల్ నారాయణ (50) అనే వ్యక్తి వేములవాడ ఆర్టీసీ బస్ డిపోలో ఏడిసి గా పని చేస్తుండగా రోహిత్ బాబూలాల్ కాలే (27),సూర్య నగర్ కాలనీ,మచ్చ బొల్లారం, అల్వాల్ అనే వ్యక్తి నారాయణను మోసం చేసి 50 వేల రూపాయల దొంగతనానికి పాల్పడగా నారాయణ తేదీ 28.10.2023 న కేసులో వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నింధితున్ని రిమాండ్ కి తరలించడం జరిగిందని,విచారణ అనంతరం విచారణ అధికారి అంజయ్య కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయగా సీఎంఎస్ ఎస్సై రవీందర్ నాయుడు ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ సురేష్ కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా ప్రాసిక్యూషన్ తరుపున విక్రాంత్ కేసు వాది%శీ%చగా పూర్వపరాలు పరిశీలించిన న్యాయమూర్తి జ్యోతిర్మయి నింధితునికి 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు 6 వేల రూపాయల జరిమానా విధించడం జరిగిందని పట్టణ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ తెలిపారు.

# ఏప్రిల్ 11 లోపు ముంపు గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్లకు దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా కలెక్టర్ : సందీప్ కుమార్ ఝా



వేములవాడ,(ప్రశ్న న్యూస్) మిడ్ మానేరు, అనంతగిరి రిజర్వాయర్ కింద ముంపుకు గురైన (గుర్రంవాణిపల్లి, చీర్లవంచ, చింతలఠాణా, కొదురుపాక, రుద్రవరం, సంకెపల్లి, ఆరెపల్లి, అనుపురం, కొడిముంజ, వరదవెల్లి, శాభాష్ పల్లి) గ్రామాల ప్రజలు ఏప్రిల్ 11 లోపు ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అనంతగిరి రిజర్వాయర్ మిడ్ మానేరు రిజర్వాయర్ ప్రాజెక్టులకు సంబంధించి ముంపుకు గురైన (గుర్రంవాణిపల్లి, చీర్లవంచ, చింతలఠాణా, కొదురుపాక, రుద్రవరం ,సంకెపల్లి ,ఆరెపల్లి, అనుపురం, కొడిముంజ, వరదవెల్లి, శాభాష్ పల్లి) గ్రామాలకు చెందిన ప్రజల నుంచి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం మార్చి 26 నుంచి ఏప్రిల్ 11 వరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఆసక్తి, అర్హత గల ముంపు గ్రామాల ప్రజలు ఇందిరమ్మ ఇండ్ల కోసం మీసేవ కేంద్రంలో, జిల్లా వెబ్ సైట్ https://rajannasircilla.telangana.gov.in/లో ధ్రువీకరణ పత్రాలు జతచేస్తూ దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# ఫణీంద్ర ను సన్మానించిన నేతలు




నాచారం (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమకారుడు తెలంగాణ జెఏసి ఉప్పల్ డివిజన్ మాజీ చైర్మన్ మర్నేని ఫణీంద్ర బీజేపీ ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ గా నియమింపబడిన సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ ఉప్పల్ నియోజక కమిటీ తరపున ఘనగా సన్మానించారు. ఫణీంద్ర కి ఇంత గొప్ప అవకాశం కల్పించిన బీజేపీ మహిళమోర్చ రాష్ట్ర అధ్యక్షురాలు డా. శిల్పరెడ్డి కి మాజీ ఎంఎల్ఏ బేతి సుభాష్ రెడ్డి కి కృత్తతలు తెలియజేశారు. సన్మాన కార్యక్రమం లో తెలంగాణ ఉద్యమ కారుల జేఏసీ ఫౌండర్ నల్ల రాధకృష్ణ, రగిర్ మోహన్ రెడ్డి, కరాటే శ్రీరామ్, అంజి, కొమ్మగల వెంకటేశ్వర్లు, బొడ్డు శివ, బైరపాక సురేందర్, మల్కారి అశోక్ బాబు మరియు మిగత నాయకులు పాల్గొన్నారు.

# తిమింగలాలను వదిలేశారు

# చేప పిల్లలపై చర్యలు తీసుకున్నారు

**- జిహెచ్ఎంసి కమిషనర్ వ్యవహారం హాస్యాస్పదంగా మారింది**

**- ఏసీపి, సెక్షన్ ఆఫీసర్, చైన్ మెన్ ల అవినీతి, అక్రమాల దందా కోట్లలోనే**

**- ఏసిపిల కనుసైగల్లోనే న్యాక్ ఇంజనీర్ల అవినీతి, అక్రమాలు కమిషనర్ జీ**

**- ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు. చైన్ మెన్లు సేఫ్.. న్యాక్ ఇంజనీర్లు బలి**

**- కోట్లలో సంపాదిస్తున్న చైన్ మెన్ల పై చర్యలేవి కమిషనర్**






హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) జిహెచ్ఎంసి లో అవినీతి అక్రమాలపై ఉక్కుపాదం మోపుతామని ఉన్నత అధికారులు మాటలను అనడం తప్ప వాస్తవానికి ఎక్కడ చూపించడం లేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం నాడు జిహెచ్ఎంసి కమిషనర్ న్యాక్ ఇంజనీర్లను ఉద్యోగం నుండి తొలగించడం విడ్డూరంగా ఉందని ముఖ్యంగా అవినీతి అక్రమాలు చేసే ఏసీపీలను, సెక్షన్ ఆఫీసర్లు అక్రమ నిర్మాణాలు ప్రోత్సహిస్తూ కోట్లు గడిస్తుంటే వాళ్లపైన విజిలెన్స్ రిపోర్ట్ వచ్చిన కమిషనర్ చర్యలు తీసుకోకుండా మౌనంగా ఉంటూ వాళ్ల అవినీతిని అక్రమాలను ప్రోత్సహించడం చేస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు. ఏసీపి, సెక్షన్ ఆఫీసర్ల కనుసైగల్లోనే అక్రమ నిర్మాణాలు జరుగుతాయన్నది బహిరంగ రహస్యం అయితే న్యాక్ ఇంజనీర్లు వాళ్ల కనుసైగల్లోనే విధులు నిర్వహిస్తారని తెలిసి కూడా జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి తిమింగలాలను వదిలేసి చిన్న చేపలపై చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమో ఆయనకే తెలవాలని నగర ప్రజలు ఆరోపిస్తున్నారు. జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ లో చైన్ మెన్ లు, సెక్షన్ ఆఫీసర్లు ఏసీపీలు జిహెచ్ఎంసి ఆదాయానికి గండి కొడుతూ కోట్లు గడిస్తుంటే వాళ్ళ జోలికి పోకుండా వాళ్ల అవినీతి అక్రమాలను అడ్డుకట్ట వేయకుండా, కనీసం సస్పెండ్ చేయకుండా, ఏలాంటి చర్యలు తీసుకోకుండా కమిషనర్ ఎందుకు మౌనంగా ఉన్నారని అధికారుల అవినీతి అక్రమాలపై పత్రికల్లో అనేక కథనాలు వస్తున్న ఒక్క కథనం పైన కూడా ఇప్పటివరకు కమిషనర్ ఇలంబర్తి స్పందించకపోవడం చూస్తుంటే అసలు కమిషనర్ కు అక్రమ నిర్మాణలపైన చర్యలు తీసుకునే చిత్తశుద్ధి లేదని సీనియర్ సిటిజన్స్ మండిపడుతున్నారు. జిహెచ్ఎంసి పరిధిలో ఉన్న 30 సర్కిలలో కనీసం ఏసీపీలను, సెక్షన్ ఆఫీసర్లను కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేని ఉన్నత అధికారులు అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకుంటామని చెప్పడం హాస్యాస్పదంగా మారింది. అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసిన వాట్సాప్ ట్విట్టర్లో అక్రమాలపై పత్రిక కథనాలు పంపిన స్పందించే దిక్కు లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఇప్పటికైన జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన ఏసీపీ లు, సెక్షన్ ఆఫీసర్లు, చైన్ మెన్ లపై చర్యలు తీసుకోవాలని అలాగే జిహెచ్ఎంసి పరిధిలో ఒకే స్థానంలో 25 నుండి 30 సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తున్న చైన్ మెన్లను రాష్ట్రవ్యాప్తంగా బదిలీ చేయాలని నగర ప్రజలు కోరుతున్నారు.


# వేసవిలో మంచినీటి సమస్య

# కనిపించకూడదు

**- వేసవి పూర్తయ్యే వరకు జిల్లాల్లో కాల్ సెంటర్లు పెట్టుకోండి తగిన ఏర్పాట్లు చేసుకోండి**

**- నీళ్ల సమస్యలపై జీపీఎస్ - రియల్ టైమ్ పర్యవేక్షణ చేయండి**

**- జిల్లా కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం**




**అమరావతి( ప్రశ్న న్యూస్)** వేసవిలో ఎక్కడా కూడా మంచినీటి సమస్యలు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ఆదేశాలిచ్చారు. వేసవి కాలంలో గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు ఎక్కడైనా సరే మంచినీళ్ల కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి రాకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దీనికోసం వేసవి కాలం పూర్తయ్యేవరకు జిల్లాలో తాత్కాలిక కాల్ సెంటర్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. మంచినీళ్ల సమస్య ఎక్కడైనా తలెత్తినా దాన్ని రియల్ టైమ్‌లో పర్యవేక్షించి పరిష్కరించాలన్నారు. సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను అన్నిటిని నీటితో భర్తీ చేసుకోవాలన్నారు. ప్రజలకు మంచినీరు అందించే ఏర్పాట్లకు సంబంధించి ఎక్కడా కూడా నిధులకు కొరత లేదని, జిల్లా కలెక్టర్లు దీనిపైన ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వేసవి నీటి ఎద్దడి ఎదుర్కోవడంలో హేతుబద్ధంగా పనిచేయాలని, అప్పుడే ప్రజలు మన పనులను హర్షిస్తారన్నారు. రాష్ట్రంలో ఎక్కడా కూడా తనకు మంచినీటి సమస్య కనిపించకూడదని ఆ దిశగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

# నీరా కేఫ్‌పై రేవంత్ సర్కార్ నిర్ణయం

**- కీలక ఉత్తర్వులు జారీ**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలోని రేవంత్ రెడ్డి సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్ ప్రాంతంలోని పీపుల్స్ ప్లాజాలో ఏర్పాటు చేసిన నీరా కేఫ్‌ను కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు అప్పగించింది. ఈ మేరకు మంగళవారం (మార్చి 25న) రోజున కాంగ్రెస్ ప్రభుత్వం ఉత్తర్వులు కూడా జారీ చేసింది. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో పాటు సహకరించిన ఎమ్మెల్సీ, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌కు కల్లుగీత విభాగం అధ్యక్షులు నాగరాజు గౌడ్ ధన్యవాదాలు తెలిపారు. ఎక్సైజ్, పర్యాటక శాఖలతో సంప్రదింపులు జరిపిన ప్రభుత్వం నీరా కేఫ్‌ను పర్యాటక శాఖ నుంచి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. నీరా కేఫ్‌ను నిర్మించిన భూమి పర్యటక శాఖకు సంబంధించినది కావడంతో దాని నుంచి వచ్చే ఆదాయంలో 30 శాతం టూరిజం శాఖకు చెల్లించాలని పేర్కొంది. బీసీ సంక్షేమ శాఖ, పర్యాటక శాఖ, రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్ అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం స్పష్టం చేసింది. రేవంత్ రెడ్డి సర్కార్ తీసుకున్న ఈ నిర్ణయం రాష్ట్రంలో కల్లుగీత పరిశ్రమ అభివృద్ధికి దోహదపడనుందని ప్రభుత్వం చెబుతోంది. నీరా కేఫ్‌ను టూరిజం శాఖ నుంచి తెలంగాణ రాష్ట్ర కల్లుగీత పారిశ్రామిక కార్పొరేషన్‌కు బదిలీ చేయడం వల్ల కల్లుగీత కార్మికులకు ఆర్థికంగా కూడా ప్రోత్సాహం లభించే అవకాశం ఉందని చెప్తున్నారు.

# జిహెచ్ఎంసి, సిసిపి ని కలసిన

# ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ



**హైదారాబాద్(ప్రశ్న న్యూస్)** హైదరాబాద్ : జిహెచ్ఎంసి, సిసిపి శ్రీనివాస్ ను దళిత చైతన్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పిడి నవీన్ కుమార్ మాదిగ మంగళవారం కలిశారు. జిహెచ్ఎంసి పరిధిలో పనిచేస్తున్న చైన్ మెన్ లను స్థానచలనం చేయాలని అలాగే న్యాక్ ఇంజనీర్లను పూర్తిగా తొలగించాలని లికిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. ముఖ్యంగా సికింద్రాబాద్ జోన్ పరిధిలోని సికింద్రాబాద్, బేగంపేట్ సర్కిల్ లలో గత కొద్ది సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తున్న చైన్ మెన్ ల వల్ల సర్కిల్ లు అవినీతిమయమయ్యాయని ఎక్కడ చూసినా అక్రమ కట్టడాలే దర్శనమిస్తున్నాయన్నారు. వెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. కొంతమంది చైన్ మెన్ లు, న్యాక్ ఇంజనీర్లు అవినీతికి పాల్పడుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని వారిపై ఎంక్వయిరీ చేసి పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటామని సిసిపి శ్రీనివాస్ చెప్పినట్లు ముప్పిడి వెల్లడించారు.

# నాణ్యతా ప్రమాణాలు లేని కల్తీ ఆహారం

## - ప్రజల ప్రాణాలకు పెను ప్రమాదం

**- కల్తీ ఆహారం సమస్యమీద ఫిర్యాదు చేయడం ఎలా.?**

**- ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ యాక్ట్ 2006 ఇండియా నాణ్యత ప్రమాణాలు**

**- ఫుడ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పందించేది ఎప్పుడో**

**- ఫిర్యాదు చేసిన తర్వాత చర్యలు ఉండవు ఓన్లీ సెటిల్మెంట్స్**

**- అధికారుల దాడుల్లో ఏం తెలిసిందో పత్రిక ప్రకటన ఇవ్వరు అంతా గోప్యమే ఎందుకో.?**

**- అక్రమ లకు పాల్పడుతున్న హెూటళ్లతో అధికారుల మూలాఖత్**





**హైదరాబాద్ బ్యూరో(ప్రశ్న న్యూస్)** నాణ్యతా ప్రమాణాలు లేని కల్తీ ఆహారం తినడం వల్ల కడుపు మంట, విరేచనాలు, వాంతులు, ఫుడ్ పాయిజన్, అలెర్జీ వచ్చే అవకాశాలు చాలా ఉన్నాయి. రోజుల తరబడి ఆహార పదర్థాలు నిల్వ ఉంచే ప్రమాదకరమైన పదార్థాలు, ఫుడ్ కలర్(కెమికల్స్), ఫుడ్ టేస్ట్ కెమికల్స్ వల్ల క్యాన్సర్ వంటి ప్రమదమైన జబ్బులు వచ్చే అవకాశం ఉంది అని హెల్త్ ఎక్సపెర్ట్స్ చెప్పుతున్నారు.ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశ్యంతో ఫుడ్ అండ్ సేఫ్టీ స్టాండర్డ్స్ ఆఫ్ ఇండియా ప్రతీ ఏడాది దేశంలో వివిధ రాష్ట్రాల్లో పాటిస్తున్న ఆహార ప్రమాణాలను పరిశీలిస్తుంది.

ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్ అథారిటీ ఆఫ్ ఇండియా యొక్క హెూటళ్లు, రెస్టారెంట్లు ఆహార నాణ్యతకు ప్రమాణాలేంటి.? హెూటళ్లు, రెస్టారెంట్లు అందించే ఆహార నాణ్యతను పరిశీలించేందుకు ఎఫ్ఎస్ఎస్ఏఐ చట్టంలో 6వ చాప్టర్ లోని సెక్షన్లకు అనుగుణంగా తనిఖీలు ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్, ఫుడ్ ఇన్స్పెక్టర్ నిర్వహించాలి.ఇందులో భాగంగా రెస్టారెంట్ రిజిస్ట్రేషన్‌కు ముందు, లైసెన్స్ ఇచ్చే ముందు, రొటీన్ తనిఖీలు, ఫాలో అప్ ఇన్స్పెక్షన్లు, లైసెన్స్ పునరుద్ధరణకు ముందు లేదా ఏదైనా ఫిర్యాదును స్వీకరించినప్పుడు తనిఖీలు నిర్వహించాలి.ప్రతీ నెలా కనీసం 12 తనిఖీలు నిర్వహించాలి. తనిఖీలలో భాగంగా ఆహార ఉత్పత్తులు నిల్వ చేసే విధానం, వాటి సరఫరా, ప్యాక్ చేసే విధానం, హెూటల్ నిర్వహిస్తున్న స్థలం, పరికరాలు, సిబ్బంది, పరిశుభ్రత, ఉద్యోగుల పట్ల అవలంబిస్తున్న విధానాలు, వంటకాల్లో వాడుతున్న పదార్థాలు, పరిసరాల పరిశుభ్రతను కూడా పరిశీలించాలి.

### నాణ్యత ప్రమాణాలు పాటించని హెూటల్స్ పై ఫుడ్ ఇన్స్పెక్టర్, ఫుడ్ సేఫ్టీ అధికారుల చర్యలు ఎలా ఉంటాయి.?

ఏదైనా హెూటల్‌లో ఆర్డర్ చేసిన ఫుడ్ నాణ్యంగా లేదనే ఫిర్యాదు వచ్చిన వెంటనే, ఆ ప్రాంత పరిధిలో ఉన్న ఫుడ్ ఇన్స్పెక్టర్ సదరు హెూటల్‌కు వెళ్లి తనిఖీ నిర్వహిస్తారు.తనిఖీ చేసిన తర్వాత సేకరించిన వంటకాలను ల్యాబ్‌లకు పంపించి, వచ్చిన నివేదికల ఆధారంగా ఎఫ్ఎస్ఎస్ఏఐ చర్యలు తీసుకుంటుంది.వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా సదరు రెస్టారెంట్లు, హెూటళ్ల నుంచి ఫుడ్ శాంపిళ్లను సేకరించి ల్యాబ్‌కు పంపిస్తారు. ఫిర్యాదుల ఆధారంగా మాత్రమే కాకుండా, సాధారణ తనిఖీలు కూడా నిర్వహిస్తూ ఉండాలి. ల్యాబ్ నివేదికను సదరు హెూటల్ యజమానులకు పంపిస్తారు. ఆ నివేదికను సవాలు చేసుకునేందుకు హెూటల్ యాజమాన్యానికి 30 రోజుల సమయం ఉంటుంది. ఈ 30 రోజుల్లో యజమానులు స్పందించని పక్షంలో సంబంధిత జ్యుడిషినల్ ఆఫీసర్ (జాయింట్ కలెక్టర్) దగ్గర కేసు నమోదు చేయాలి. సురక్షితం కానివి (అన్‌సేఫ్) అని వచ్చిన పక్షంలో క్రిమినల్ కోర్టులోనూ, సబ్ స్టాండర్డ్ అని వస్తే జాయింట్ కలెక్టర్ పరిధిలోనూ కేసు ఫైల్ చేస్తారు. సబ్ స్టాండర్డ్ (నిర్దేశిత ప్రమాణాల కంటే తక్కువ స్థాయి) వస్తే హెూటల్ స్థాయి, ఆదాయం, సిబ్బందిని బట్టీ 3 లక్షల రూపాయిల వరకూ జరిమానా విధిస్తారు.అన్‌సేఫ్ అని నివేదిక వస్తే జాయింట్




కలెక్టర్ నిర్ణయం మేరకు శిక్ష ఉంటుంది. ఒకే హెూటల్ మీద పదే పదే ఫిర్యాదులు వచ్చిన పక్షంలో వాటిని పరిశీలించి సదరు రెస్టారెంట్లు తగిన చర్యలు అవలంబించని పక్షంలో వాటి లైసెన్స్ కూడా రద్దు చేస్తారు.

### కల్తీ ఆహారం సమస్యమీద ఫిర్యాదు చేయడం, కల్తీలు అరికట్టడం ఎలా.?

కడుపునిండా తినడానికి కూడా సమయం లేని సామాన్యులకు తమ సమస్యమీద ఫిర్యాదు చేసేంత శ్రద్ధ, ఆలోచన ఉండవు. ఒకవేళ ఫిర్యాదుచేయాలని కొందరు అనుకున్నా ఎక్కడ, ఎవరికి ఇవ్వాలో తెలియని స్థితి. అందువల్ల ప్రతి ఫుడ్ సెంటర్‌లోనూ, హెూటళ్ళలోనూ సంబంధిత ఫుడ్ ఇన్‌స్పెక్టర్ పేరు, ఫోన్ నెంబర్ వివరాలను ప్రజలకు తెలిసేలాగా ఉంచితే ఎంతో ప్రయోజనం ఉంటుంది. ఆహారంలో కుళ్లిన మాంసం, బూజు వంటివి ఉన్నా, నాణ్యత లేకున్నా ప్రజలు ఫోటోలు, వీడియోలతో సంబంధిత అధికారికి ఫిర్యాదు చేస్తే, వాటిని పరిశీలించి, చర్యలు తీసుకున్న తరువాత ఆ విషయాన్ని సదరు అధికారి ఫిర్యాదుదారునికి తెలియజేయాలి. ప్రజలకు ఈ సౌకర్యం ఉన్నప్పుడు వ్యాపారం చేసే వారికి భయం కూడా ఉంటుంది. అప్పుడే ఈ కల్తీలు అరికట్టవచ్చు. ప్రతి హెూటల్లో ఆహార పదార్థాలు అమ్మే షాపులలో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఫోన్ నెంబర్ ప్రజలకు కనిపించే విధంగా ఉంటే చాలామంది ప్రజలకు ఉపయోగపడుతుంది అధికారులు కూడా ఎప్పటికప్పుడు ఫిర్యాదులు స్వీకరించవచ్చు నాణ్యతలేని ఆహారం అమ్మకం దారులకు ఒక భయం కూడా ఉంటుంది. ఇప్పటివరకు ఈ చిన్న ఆలోచన ఉన్నత అధికారులకు, పాలకులకు రాకపోవడం మన కర్మగా భావిద్దాం.

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588